


# వార్తాప్రభ

RNI No. APTEL/2004/12176

epaper : https://varthaprabha.com

సమగ్ర వార్తా దినపత్రిక

విజయవాడ, హైదరాబాద్ నుండి ప్రచురణ




| విజయవాడ | సంపుటి : 24 | సంచిక : 320 | ది. 5-3-2026 | గురువారం | పేజీలు : 8 | వెల : రూ.1/- |
|---|---|---|---|---|---|---|
| VIJAYAWADA | Vol.No : 24 | Issue No : 320 | Date : 5-3-2026 | Thursday | Pages : 8 | Rs.1/- |


# 20 నెలల్లో 6.28 లక్షల ఉద్యోగాలు కల్పించాం

## శాసన సభలో ప్రసంగించిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు

- ప్రపంచంలో పేరున్న పరిశ్రమలు రాష్ట్రానికి తీసుకొస్తున్నాం
- పారిశ్రామికవేత్తలు వెళ్ళిపోతున్నారంటూ వైసీపీ దుష్ప్రచారం
- గత పాలకులు మెడికల్ కాలేజీలకు భూమిని చూపించలేదు
- పీపీపీ విధానంలో నిర్మిస్తే అది ప్రైవేట్ పరం కాదు...ప్రభుత్వ అధీనంలోని ఆస్తి
- గత పాలనలో ఎక్సైజ్‌లో అతిపెద్ద కుంభకోణం

**అమరావతి, మార్చి 4 (వార్తాప్రభ) :** రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టాక 20 నెలల్లో 6.28 లక్షల మందికి ఉద్యోగాలు కల్పించామని ముఖ్యమంత్రి చంద్రబాబు వెల్లడించారు. ఈ మేరకు ఎంఎస్ఎంఈలలో 2.48 లక్షలు, స్కిల్ డెవలప్మెంట్ ద్వారా 1.46 లక్షలు, పరిశ్రమల్లో 95 వేలు, ఫుడ్ ప్రాసెసింగ్ రంగంలో 64 వేల మందికి ఉద్యోగాలు వచ్చాయని వివరించారు. మెగా డీఎస్సీ, పోలీసు కానిస్టేబుల్స్, ఇతర ప్రభుత్వ ఉద్యోగాలు 30,500 కల్పించామని తెలిపారు. 20 లక్షల ఉద్యోగాలు కల్పిస్తామని ఎన్నికల ముందు హామీ ఇచ్చామని..అంతకంటే ఎక్కువ ఉద్యోగాలే కల్పించి హామీని నిలబెట్టుకుంటామని ఉద్ఘాటించారు. ఇందుకోసం ఓ కమిటీని కూడా నియమించామని అన్నారు. పెట్టుబడులు, మౌలిక సదుపాయాలు, ఐటీ, ఉద్యోగాల కల్పన, వైద్య, విద్య తదితర రంగాలపై శాసనసభలో ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రసంగించారు.

**గత పాలన లో యువత పొరుగు రాష్ట్రాలకు వలస పోయింది..** అసెంబ్లీలో సీఎం చంద్రబాబు మాట్లాడుతూ.. '2019–24 మధ్య ఏపీ బ్రాండ్ పూర్తిగా దెబ్బతిన్నది. జాకీ, అమర్ రాజా, లులూ, ఫ్రాంక్లిన్ టెంపుల్టన్ లాంటి కంపెనీలు రాష్ట్రాన్ని వదిలిపెట్టి పోయాయి. వైసీపీ ఉన్నంత వరకూ ఏపీకి తిరిగి రామని చెప్పి మరీ ఆ కంపెనీలు వెళ్లిపోయాయి. పూర్తిగా నెగెటివ్ ఇమేజీని సృష్టించి గత పాలకులు వెళ్లారు. 2019–20 నుంచి 2023–2024 ఆర్థిక సంవత్సరంలో 913 కంపెనీలు మూతపడినట్టు ఆర్బీఐ నివేదికలో పేర్కొంది. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ అంటే చిరునామా ఏపీ ఉండేది. ఇప్పుడు స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌కు కేరాఫ్ అడ్రస్‌గా ఏపీ ఉంది. 26 పాలసీలతో వేగంగా పెట్టుబడులకు అనుమతులు ఇస్తున్నాం. పర్యాటకానికి పారిశ్రామిక హోదా ఇచ్చి ప్రోత్సహిస్తున్నాం. 175 నియోజకవర్గాల్లో పారిశ్రామిక పార్కులు కూడా ఏర్పాటు చేస్తున్నాం. అలాగే పారిశ్రామిక



ప్రోత్సాహకాలను కూడా రూ.210 కోట్ల మేర విడుదల చేశాం. ఇటీవల విశాఖలో నిర్వహించిన పెట్టుబడుల సదస్సులో రూ.13.25 లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయి. వాటిద్వారా 16 లక్షల మందికి ఉద్యోగాలు వస్తాయి. అన్ని ప్రాంతాల సమగ్ర అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తోంది. విశాఖ, అమరావతి, తిరుపతి ఎకనామిక్ రీజియన్లు అభివృద్ధి చేస్తున్నాం. 2047కు 2.4 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా ఏపీ తయారవుతుంది. విశాఖ ఐటీ, జీసీసీల కేంద్రంగా తయారవుతుంది. ఎవరూ ఊహించనన్ని పెట్టుబడులు విశాఖకు వచ్చాయి' అని ముఖ్యమంత్రి అన్నారు.

**పేరున్న పరిశ్రమలు రాష్ట్రానికి వస్తున్నాయి..** 'అమరావతికి క్వాంటం లాంటి ఎకోసిస్టం వస్తోంది. తిరుపతిని కూడా స్పేస్, ఎలక్ట్రానిక్స్, డిఫెన్సు పరిశ్రమలతో అభివృద్ధి చేస్తాం. గూగుల్, టాటా– టీసీఎస్ లాంటి పెద్ద కంపెనీలు విశాఖకు వచ్చాయి. ఆర్సెలార్ మిట్టల్ ఉక్కు పరిశ్రమ వస్తోంది. 20 నెలల్లోనే ప్రపంచంలోనే పేరున్న పరిశ్రమలు కంపెనీలు ఏపీకి వచ్చాయి. ఈ నెలలో ఆర్సెలార్ మిట్టల్, వచ్చే నెలలో గూగుల్ డేటా సెంటర్‌కు శంకుస్థాపన చేయబోతున్నాం. ఏఎం గ్రీన్ ద్వారా గ్రీన్ అమ్మోనియా ఉత్పత్తికి కూడా శ్రీకారం చుట్టాం. ఎన్టీపీసీ ద్వారా 1.85 లక్షల కోట్లతో గ్రీన్ ఎనర్జీ తయారీ కోసం కూడా ప్లాంట్ ఏర్పాటు చేయబోతోంది. టాటా సంస్థ కూడా రూ.6 వేల కోట్ల పెట్టుబడులతో యూనిట్ ఏర్పాటు చేయబోతోంది. ఇలా ప్రముఖ సంస్థలన్నీ రాష్ట్రానికి పెట్టుబడులతో ముందుకు వచ్చాయి. భవిష్యత్తులో ఈ పెట్టుబడులను సుస్థిరం చేయడానికి పారిశ్రామిక ప్రోత్సాహకాల కోసం ఎస్క్రో ఖాతాను ఏర్పాటు చేయాలని నిర్ణయించాం. గత ప్రభుత్వంలో యువత పొరుగు రాష్ట్రాలకు వలస పోయిన పరిస్థితి. పెట్టుబడులకు ప్రిఫర్డ్ డెస్టినేషన్‌గా ఏపీ మారుతుంది. ఎన్డీఏ పాలన ఉన్నంత కాలం ఏపీకి పారిశ్రామిక వేత్తలు క్యూ కడతారు. దీనిని భరించలేక వైసీపీ నెగటివ్ ప్రచారాన్ని మొదలు పెట్టింది పెట్టుబడులు అంటే విముఖత చూపిస్తున్నట్టుగా దుష్ప్రచారం చేస్తున్నారు' అని సీఎం చంద్రబాబు మండిపడ్డారు.

**ఆవిష్కరణలు, నైపుణ్యాలకు పదును పెడుతున్నాం..** 'ఏపీ అంటే పెట్టుబడిదారుల్లో విశ్వాసం కల్పించాం. ఏపీ అంటే బ్రాండ్ అనే పేరు మళ్లీ తీసుకువచ్చాం. భారత్‌లో తొలి క్వాంటం కంప్యూటర్ వ్యాలీ అమరావతికి వచ్చింది. అమెరికాలో సిలికాన్ వ్యాలీ ఉంటే అమరావతి క్వాంటం వ్యాలీకి అడ్రస్‌గా మారుతుంది. వన్ ఫ్యామిలీ వన్ ఎంట్రప్రెన్యూర్ ద్వారా ఎంఎస్ఎంఈలను ప్రోత్సహించేలా చర్యలు చేపట్టాం. రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ ద్వారా రాష్ట్రంలోని 5 జోన్లలో ఆవిష్కరణలకు, నైపుణ్యాలకు పదును పెడుతున్నాం. గత ప్రభుత్వంలో ఎవరికీ నైపుణ్యాలను కల్పించలేక పోయారు. మా ప్రభుత్వంలో మానవ వనరులను అభివృద్ధి చేయటంతో పాటు అత్యుత్తమ ఉపాధి కల్పించేలా ప్రభుత్వం కార్యాచరణ చేపడుతుంది' అని ముఖ్యమంత్రి ప్రకటించారు.

**మెడికల్ కాలేజీల నిర్మాణానికి భూమి చూపించలేదు..** 'దేశంలోనే తొలిసారి ప్రజలందరికీ వర్తింప చేసేలా యూనివర్సల్ హెల్త్ పాలసీ తీసుకువస్తున్నాం. రూ.2.5 లక్షల వరకూ ఉచితంగా వైద్య సేవలు అందించేలా ఈ విధానం ఉంటుంది. అతి తక్కువ వ్యయం తోనే వైద్య చికిత్సలు అందేలా చర్యలు చేపడుతున్నాం. పీపీపీ విధానంలో మెడికల్ కళాశాలల నిర్మాణం చేపడుతున్నాం. గత పాలకులు కనీసం వైద్య కళాశాలలకు భూమి కూడా చూపించలేదు. ప్రతీ నియోజకవర్గంలో 100 పడకల ఆస్పత్రి ఉండేలా ప్రభుత్వం చర్యలు తీసుకుం టుంది. పీపీపీ అంటే ప్రైవేటు కాదని మరోమారు ప్రజలకు చెబుతున్నాం. ఇది పూర్తిగా ప్రభుత్వ ఆస్తిగానే ఉంటుంది. అన్ని మెడికల్ కళాశాలల్లోనూ ప్రభుత్వ నిబంధనల ప్రకారమే సేవలు అందుతాయి. సంజీవని ప్రాజెక్టు ద్వారా ప్రతీ ఒక్కరి ఆరోగ్యం కోసం డిజిటల్ హెల్త్ రికార్డులు రూపొందిస్తున్నాం. ప్రజలందరికీ నాణ్యమైన వైద్య సేవలు అందించాలన్నదే కూటమి ప్రభుత్వ లక్ష్యం' అని సీఎం స్పష్టం చేశారు.

**తెలుగును కాపాడే బాధ్యత తీసుకుంటాం..** 'విద్యా రంగంలో మరింత మెరుగైన ఫలితాల కోసం ఏటా రాష్ట్రంలో మెగా పేరెంట్ టీచర్స్ మీటింగులతో సమీక్షించుకుంటున్నాం. గత పాలకుల వల్ల విద్యా రంగం దిగజారి పోయింది. ప్రాథమిక విద్య ఎక్కడైనా మాతృభాషలోనే ఉంటుంది. ప్రపంచానికి తెలివైన యువతను అందించటంతో పాటు తెలుగును కాపాడుకునే బాధ్యతను ప్రభుత్వం తీసుకుంటుంది' అని సీఎం చంద్రబాబు అన్నారు.




# ఏపీలో జర్నలిస్టులను విస్మరించము ..నిర్లక్ష్యం చేయం

- సమస్యలు పరిష్కారానికి ముందుంటా ● దశలవారీగా పరిష్కారం చూపిస్తా ● జర్నలిస్టుల సంక్షేమ నిధికి 5 లక్షలు విరాళం
- రాష్ట్ర సమాచార పౌరసరఫరాల మంత్రి కొలుసు పార్థసారథి






**విజయవాడ ,మార్చి 4 (వార్తాప్రభ) :** జర్నలిస్టుల పట్ల తమ ప్రభుత్వానికి సానుకూలతే ఉందని.. వివిధ సందర్భాల్లో జిల్లాల్లో జర్నలిస్టు సంఘాల నాయకులు తమ దృష్టికి తెచ్చిన సమస్యలను చర్చిస్తుంటామని.. ముఖ్యమంత్రి దృష్టికి కూడా తీసుకెళ్తుంటామని రాష్ట్ర సమాచార శాఖ మంత్రి కే పార్థసారథి పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (ఏపీడబ్ల్యూజేఎఫ్), ఆంధ్రప్రదేశ్ బ్రాడ్ కాస్ట్ జర్నలిస్ట్స్ అసోసియేషన్ (ఏపీబీజేఏ) సంయుక్త ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన "చలో విజయవాడ" కార్యక్రమంలో మంత్రి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల నుంచీ చాలా పెద్ద సంఖ్యలో హాజరైన జర్నలిస్టులు మహాత్మాగాంధీ రోడ్డు రాఘవయ్య పార్క్ సెంటర్ నుండి తుమ్మలపల్లి కళాక్షేత్రం వరకు భారీ ర్యాలీ జరిగింది. అనంతరం తుమ్మలపల్లి కళాక్షేత్రంలో "ఫెడరేషన్" రాష్ట్ర అధ్యక్షుడు ఎస్.వెంకట్రావు అధ్యక్షతన సభ జరిగింది. రాష్ట్ర నాయకులు తెలిపిన ఆయా సమస్యలపై మంత్రి స్పందిస్తూ సమస్యల పరిష్కారానికి యధాశక్తి కృషి చేస్తానని పేర్కొన్నారు. జర్నలిస్టుల ముఖ్య సమస్యలన్నింటినీ సీఎంతో చర్చించి పరిష్కరించే ప్రయత్నం చేస్తామన్నారు. "జర్నలిస్టులను విస్మరించం.. నిర్లక్ష్యం చేయం" అని తెలిపారు. జర్నలిస్టుల ఆరోగ్య బీమా పథకంలో అంతరం లేకుండా నిరవధికంగా కొనసాగేలా చూస్తానన్నారు. ఏడాదికి రెండుసార్లైనా జర్నలిస్టులకు ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించాలన్న విజ్ఞప్తిని ప్రస్తావిస్తూ ఐఎంఏ, పెద్ద ఆసుపత్రుల యాజమాన్యాలతో చర్చించి జర్నలిస్టులకు లబ్ధి కలిగేలా చూస్తామన్నారు. జర్నలిస్టుల సంక్షేమ నిధిని పెంచి ఫలాలు అందేలా.. కార్యాచరణ ఆలోచిస్తామని మంత్రి పార్థసారథి పేర్కొన్నారు. ఈ పథకానికి తాను వ్యక్తిగతంగా ఐదు లక్షల రూపాయలు అందజేస్తానన్నారు. జర్నలిస్టులకు ఇళ్లు.. ఇంటి స్థలాల అభ్యర్థనను ప్రస్తావిస్తూ ఈ వరకే ఉన్న పథకంలో జర్నలిస్టుల్ని కలిపే విషయం సానుకూలంగా పరిశీలిస్తామన్నారు. జర్నలిస్టులపై దాడుల్ని ఖండించి తీరతామన్నారు. జర్నలిస్టుల పిల్లలకు విద్యాసంస్థల్లో ఉచితంగా అసెంబ్లీలో ప్రతిపక్షం లేకున్నా.. మీడియాలో వస్తున్న వివిధ సమస్యలను ప్రభుత్వం చర్చిస్తుంటుందని మంత్రి తెలిపారు. సోషల్ మీడియా, యూట్యూబ్ లలో తరచూ ఫేక్ న్యూస్ వస్తున్నందున మిగతా జర్నలిస్టుల మీద కూడా కొంత విముఖత లేకపోలేదన్నారు. అబద్ధాల.. తప్పుడు వార్తల విషయంలో ఉపేక్షించబోమని స్పష్టంచేశారు. దేశంలో అన్ని రాష్ట్ర ప్రభుత్వాల కంటే ప్రజల సంక్షేమానికి ఎక్కువ మొత్తంలో కేటాయిస్తోంది ఆంధ్రప్రదేశేనని ఆయన చెప్పారు. "ఫెడరేషన్" ప్రధాన కార్యదర్శి జి.ఆంజనేయులు మాట్లాడుతూ "సేవ్ జర్నలిజం.. ప్రొటెక్ట్ జర్నలిస్ట్స్" అని జర్నలిస్టుల జాతీయ సంఘం పేర్కొన్న అంశాన్ని తొలుత ప్రస్తావించారు. తమ సంఘంలో 7 వేల మందికి పైగా సభ్యులున్నారంటూ వారు ఎదుర్కొంటున్న అనేక సమస్యలను వివరించారు. జర్నలిజం వృత్తి పెద్ద ప్రమాదంలో పడింది. జర్నలిస్టులకున్న కొద్దిపాటి చట్టాలను కూడా కేంద్రం రద్దు చేసింది. మాకు ఏ సదుపాయాలున్నాయో తెలియదు. జర్నలిస్టుల పరిస్థితులు అన్నింటినీ అధ్యయనం చేసేందుకు మీడియా కమిషన్ ఏర్పాటు చేయాల్సిన ఆవశ్యకత ఎంతో ఉంది అని ఆంజనేయులు పేర్కొన్నారు. కొన్ని వార్తలు విషయంలో అప్పుడప్పుడు రాజకీయ నాయకులు మరికొన్ని సంఘ వ్యతిరేక శక్తుల నుండి దాడులు ఎదుర్కొన్న సందర్భాలు గతంలో ఉంటే ఇప్పుడు అధికారుల నుండే జర్నలిస్టులపై దాడులు జరుగుతున్నాయి. కేసులు పెడుతున్నారు. నోటీసులు ఇస్తున్నారు అని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. చనిపోయిన జర్నలిస్టుల కుటుంబాలకు నెలకు రూ. 3 వేల చొప్పున మూడు సంవత్సరాల పాటు పరిహారం అందించే పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం కొనసాగించాలని విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలో కనీసం ఒక్క వృద్ధాశ్రమాన్ని జర్నలిస్టుల కోసం కేటాయించాలని ఆంజనేయులు అభ్యర్థించారు. దేశంలో 18 రాష్ట్రాల్లో పెన్షన్ ఇస్తున్నారు. రాష్ట్రంలో మొత్తం వెయ్యి.. 1200 మించి రిటైర్డ్ జర్నలిస్ట్స్ ఉండరు. నెలకు కొంత మొత్తం పెన్షన్ గా ఇస్తే అదో సామాజిక భద్రతగా ఉంటుంది. మన రాష్ట్రంలో కూడా పెన్షన్ అమలు చేయాలని కోరుతున్నామని వెంకటరావు తన అధ్యక్షోపన్యాసంలో పేర్కొన్నారు. చాలాకాలంగా జర్నలిస్టుల సమస్యలు పెండింగ్ లో ఉన్నాయి. అందరి సమస్యలూ జర్నలిస్టులు వెలికితెస్తారు... మరి వారి సమస్యలను పట్టించుకునే పరిస్థితి లేదు అని ఆవేదన వ్యక్తంచేశారు. జర్నలిస్టుల పరిస్థితి మరీ అధ్వానంగా ఉంది. వాటి పరిష్కారం కోసం పలుమార్లు మంత్రికి, అధికారులకు వినతిపత్రాలు ఇచ్చాం. ఇప్పటికీ అపరిష్కృతంగానే ఉన్నాయని పేర్కొన్నారు. తొలుత "ఫెడరేషన్" ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి ఎం.బి.నాథన్ స్వాగతం పలుకుతూ రాష్ట్రవ్యాప్తంగా జర్నలిస్టులు ప్రధానంగా 14 సమస్యలు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షుడు కలిమిశ్రీ నాయకులను వేదికపైకి ఆహ్వానించారు. "ఫెడరేషన్", ఏపీ బీజేఏ, ఎన్ఏజే నాయకులు కొండయ్య, అమరయ్య, గంట్ల శ్రీనుబాబు..ఎం. శ్రీనివాసరావు, మంజరి, శాంతిశ్రీ, ఇంకా ఆ సంఘాల జిల్లాల అధ్యక్ష, కార్యదర్శులు వేదికను అలంకరించారు. మంత్రికి ఆయా సమస్యలను వివరిస్తూ అ సంఘాల రాష్ట్ర నాయకులు వినతిపత్రం అందించారు. తొలుత "కళారత్న" నాట్యగురు భాగవతుల సౌమ్య శిష్యులు ప్రదర్శించిన నృత్యాలు ఆహూతుల్ని విశేషంగా అలరించాయి. సౌమ్యను మంత్రి ద్వారా సన్మానించారు. నర్తకీమణులకు సర్టిఫికెట్లు అందించారు. ప్రజానాట్యమండలి గాయకులు అనిల్, కవి, అప్పన్న పాడిన అభ్యుదయ గీతాలు అలరించాయి.

**అద్భుత ప్రదర్శన..** రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల నుండి ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్, ఆంధ్రప్రదేశ్ బ్రాడ్ కాస్ట్ జర్నలిస్ట్స్ అసోసియేషన్ నుండి పెద్ద సంఖ్యలో "ఛలో విజయవాడ" కార్యక్రమానికి విచ్చేశారు. కొన్ని జిల్లాల నుండి వేకువజామునే నగరానికి చేరుకున్నారు. బస్సులు, రైళ్లు, కార్లు తదితర మార్గాల ద్వారా ర్యాలీకి పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. 11 గంటలకు ర్యాలీ ప్రారంభమవుతుందని నిర్వాహకులు ప్రకటించినా పది గంటలకే చేరుకోనారంభించారు. 11:30 గంటల వరకు ఆయా జిల్లాల నుండి జర్నలిస్టులు వస్తూనే ఉన్నారు. జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు కేటాయించాలి.. మీడియా కమిషన్ ఏర్పాటు చేయాలి.. పెన్షన్ సదుపాయం కల్పించాలి.. మీడియా అకాడమీకి గవర్నింగ్ కౌన్సిల్ ఏర్పాటు చేయాలి.. జర్నలిస్టులకు వృద్ధాశ్రమం ఏర్పాటు చేయాలి.. జర్నలిస్టుల ఐక్యత వర్ధిల్లాలి తదితర నినాదాలతో మహాత్మా గాంధీ రోడ్డు మారుమోగింది. పోలీసులు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేసినప్పటికీ రద్దీని అదుపుచేయడానికి.. ట్రాఫిక్ ను క్లియర్ చేయడానికి అనివార్యంగా రోప్ పార్టీని ఏర్పాటు చేయాల్సొచ్చింది. ఇంత పెద్ద సంఖ్యలో జర్నలిస్టులు ర్యాలీ చేయడం ఇటీవల కాలంలో ఇదే పేర్కొనదగినది. ర్యాలీకి సిఐటియు రాష్ట్ర నాయకురాలు ధనలక్ష్మి తదితరులు మద్దతు పలికారు. ఫెడరేషన్ రాష్ట్ర నాయకులతోపాటు ఆయా జిల్లాల అధ్యక్ష, కార్యదర్శులు.. కార్యవర్గాలు.. ఇతర సభ్యులు.. మహిళలు సహా పెద్ద సంఖ్యలో పాల్గొనడం నగర ప్రజానీకాన్ని అబ్బురపరిచింది.

## గ్రామ పంచాయితీ కార్యాలయం - సిహెచ్ మాధవరం
## జి.కొండూరు మండలం, ఎన్టీఆర్ జిల్లా

### టెండరు ప్రకటన

తేది. 05.03.2026.

ఎన్టీఆర్ జిల్లా, జి.కొండూరు మండలం, సిహెచ్ మాధవరం గ్రామ పంచాయితీ నందు ఈ దిగువ నుదహరించిన పనులు కాంట్రాక్టు పద్ధతిపై నిర్వహించుటకు గాను ఒక సంవత్సరమునకు అనగా ది.01-04-2026 నుండి 31-03-2027 వరకు సీల్డు టెండర్లు గ్రామ పంచాయితీ కార్యాలయము నందు ది. 06-03-2026 మధ్యాహ్నం 12.00 గంటల వరకు స్వీకరించబడును. అదే రోజు మధ్యాహ్నం 3.00 గంటలకు హాజరు కాబడిన టెండరుదారుల సమక్షంలో పంచాయితీ కార్యదర్శి వారిచే గాని, వారి అనుమతి పొందిన వారిచే గాని సీల్డు టెండర్లు తెరువబడును. ఇతర వివరములు కొరకు కార్యాలయ పనివేళలందు అడిగి తెలుసుకొనవచ్చును.

| వ. సంఖ్య | పని పేరు | కాలము | టెండరు ధరావత్తు |
|---|---|---|---|
| 1) | పారిశుధ్య పనులు -1 | 01.04.2026 నుండి 31.03.2027 వరకు | 1x500/- |
| 2) | ట్యాంకు ఆపరేటర్ - 1 | 01.04.2026 నుండి 31.03.2027 వరకు | 1x500/- |
| 3) | వీధి దీపముల నిర్వహణ - 1 | 01.04.2026 నుండి 31.03.2027 వరకు | 1x500/- |


నోట్ :-
1. గతంలో గ్రామ పంచాయితీలో పని చేసిన వారికి ప్రాధాన్యం ఇవ్వబడును.
2. పంచాయితీ నిధులు నిల్వలను బట్టి చెల్లింపులు చేయబడును.

సం/- బాణావతు సరస్వతి
సర్పంచ్
గ్రామ పంచాయతీ, చెరువు మాధవరం
జి.కొండూరు మండలం.

సం/- యం.ఝాన్సీరాణి
కార్యదర్శి
గ్రామ పంచాయతీ, చెరువు మాధవరం
జి.కొండూరు మండలం.

## 30 రోజుల్లో భవన నిర్మాణ అనుమతులు...

- నిబంధనలు ఉల్లంఘిస్తే సీజ్ : హోంమంత్రి అనిత



**అమరావతి,మార్చి 4 (వార్తాప్రభ) :** ఏపీ శాసనసభలో విపత్తు నిర్వహణ చట్టం సవరణ బిల్లును హోంమంత్రి వంగలపూడి అనిత ప్రవేశపెట్టారు. ఈ బిల్లుకు సభ ఆమోదం తెలిపింది. ఈ సందర్భంగా మంత్రి అనిత మాట్లాడుతూ, అగ్నిప్రమాద నివారణ చర్యలకు సంబంధించిన చట్టంలో మార్పులు చేయాలని నిర్ణయించామని తెలిపారు. ఆధునిక భవన నిర్మాణాలు, బహుళ అంతస్తుల భవనాలు రావటంతో మార్పులు అవసరమైనట్లు చెప్పారు. ఈ సవరణ ద్వారా భవన నిర్మాణ అనుమతులను జాతీయ నిబంధనల మేరకు సవరించాలని నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించారు. అగ్నిమాపక పరికరాలు లేని భవనాలపై జరిమానాలను భారీగా పెంచుతున్నట్లు మంత్రి తెలిపారు.

# నియోజకవర్గానికి ఆర్ & బి నుంచి రూ.240 లక్షల నిధుల మంజూరు

● దెబ్బతిన్న రహదారుల అభివృద్ధికి పరిపాలనా అనుమతులు ● ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య



**నందిగామ,మార్చి 4 (వార్తాప్రభ) :** బుధవారం స్థానిక ఎమ్మెల్యే కార్యాలయం నుంచి విడుదలైన ఒక ప్రకటనలో నియోజకవర్గానికి ఆర్ ఙ బి శాఖ ద్వారా ముఖ్యమైన రహదారి అభివృద్ధి పనులకు పరిపాలనా అనుమతులు మంజూరైనట్లు ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య తెలిపారు.ఎం.డి.ఆర్డ ఎస్.హెచ్ అప్గ్రేడేషన్ల కింద, రాష్ట్ర వ్యాప్తంగా దెబ్బతిన్న రహదారుల మెరుగుదలకు సంబంధించి ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసినట్లు వెల్లడించారు. అందులో భాగంగా ఎన్హెచ్ 65 నుండి కంచికచర్ల -- ఎస్. అమరావరం రోడ్ (కిమీ 0.0 నుండి 5.3 వరకు) రూ.210.00 లక్షలు,ఎన్హెచ్ 65 నుండి కంచెల రోడ్ (కిమీ 0/0 నుండి 6/8 వంకు) మొత్తం పొడవు: 6.800 కిమీ, మంజూరైన నిధులు: రూ.30.00 లక్షలు మొత్తం రూ.240 లక్షల నిధులు నందిగామ నియోజకవర్గానికి మంజూరైనట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య నందిగామ అభివృద్ధికి సహకరించిన రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబునాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ , భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, సంబంధిత మంత్రి జనార్దన్ రెడ్డి, విజయవాడ పార్లమెంట్ సభ్యులు కేశినేని శివనాద్ చిన్నిలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. రహదారుల అభివృద్ధి ద్వారా ప్రజలకు సౌకర్యవంతమైన రవాణా సదుపాయాలు అందుబాటులోకి వస్తాయని, వ్యవసాయం, వ్యాపారం, విద్య, వైద్య రంగాలకు మరింత పురోగతి సాధ్యమవుతుందని ఆమె పేర్కొన్నారు. నందిగామ నియోజకవర్గ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తామని హామీ ఇచ్చారు.

# పాస్టర్ ఫిలిప్ ఆధ్వర్యంలో పాస్టర్స్ మీటింగ్



**హనుమాన్ జంక్షన్,మార్చి 4 (వార్తాప్రభ) :** బాపులపాడు మండలం మల్లవల్లి లో గ్రామంలో ఉన్న పాస్టర్ ఫిలిప్ చర్చి లో ఫిలిప్స్ ఆధ్వర్యంలో పాస్టర్ మీటింగ్ ఘనంగా నిర్వహించారు. అనంతరం ప్రార్ధన నిర్వహించారు. విచ్చేసిన పాస్టర్లకు, సేవకులందరికీ విందు మరియు కానుకలు అందజేసిన పాస్టర్ ఫిలిప్ కు ఆశీర్వచనాలు, అభినందనలు తెలియజేశారు.

# ఆత్మరక్షణ ప్రతి ఒక్క ఆడపడుచుకు అవసరం



**విస్సన్నపేట,మార్చి 4 (వార్తాప్రభ) :** స్థానిక శ్రీ కావలి శంకరరావు జిల్లా పరిషత్ హై స్కూల్ నందు అంతర్జాతీయ మహిళా దినోత్సవ వారోత్సవ కార్యక్రమాలలో భాగంగా పోలీసు శాఖ ఆదేశాల మేరకు బుధవారం సాయంత్రం బాలికలకు సెల్ఫ్ డిఫెన్స్ పై అవగాహనను కల్పించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎస్ఐ అర్జునరాజు మాట్లాడుతూ స్వీయ రక్షణ అంటే (ఆత్మ రక్షణ) అంటే ఒక ప్రతిఘటన దీనిలో హాని నుండి మన ఆరోగ్యం మరియు శ్రేయస్సును కాపాడుకోవడం ఉంటుందని ప్రమాద సమయాలలో బల ప్రయోగానికి చట్టపరమైన సమర్ధనగా స్వీయ రక్షణ హక్కును ఉపయోగించుకోవడం మార్షల్ ఆర్ట్స్ కుంగ్ ఫు,కరాటే, జూడో వంటి ఆటలలో ప్రావీణ్యం సంపాదించడం వలన మనలను మనం ప్రాథమికంగా కాపాడుకోవచ్చని హై స్కూల్ బాలికలను ఉద్దేశించి ఎస్ ఐ అర్జున రాజు తెలియజేశారు. వ్యాచారచన, డ్రాయింగ్, డిబేట్ తదితర ప్రోగ్రాంలను వారోత్సవ కార్యక్రమాలలో భాగంగా నిర్వహించి విజేతలకు బహుమతులను అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్ ఎం రంగా శోభారాణి పాల్గొన్నారు.

# ఈరోజు విద్యుత్ అంతరాయం



**నూజివీడు,మార్చి 4 (వార్తాప్రభ) :** నూజివీడు మండలం ఎనమందల గ్రామ పంచాయతీ నందు మరియు బత్తుల వారి గూడెం, సుంకోలు గ్రామాలలో నూతన 11 కెవి విద్యుత్ లైన్ ఏర్పాటు చేయడంతో ఈరోజు అనగా గురువారం ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్ నిలిపివేయడం జరుగుతుందని నూజివీడు రూరల్ విద్యుత్ ఏఈ తెలిపారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎనమందల, రేగుంట, బత్తుల వారి గూడెం, సుంకోలు గ్రామ ప్రజలు విద్యుత్ అంతరాయాన్ని కి సహకరించి ముందుగా విద్యుత్ అవసరాలను వినియోగించుకోవాలని తెలిపారు.

# ఈనెల 8న మహిళలకు ప్రత్యేక జాబ్ మేళా



**రామచంద్రపురం,మార్చి 4 (వార్తాప్రభ) :** రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్, సత్యం వాసంశెట్టిఫౌండేషన్ ఆధ్వర్యంలో ఈనెల 8న మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని రామచంద్రపురం మెయిన్ రోడ్ లో ఆర్ డి ఓ ఆఫీస్ పక్కనగల లారీ ఓనర్స్ అసోసియేషన్ కార్యాలయం ఎదురుగా ఉన్న టౌన్ హాల్ నందు ప్రత్యేకంగా జాబ్ మేళా నిర్వహించబడుతుందని మంత్రి సుభాష్ కార్యాలయం తెలిపింది. ఈ జాబ్ మేళాలో 18 నుంచి 28 సంవత్సరాలు కలిగిన స్త్రీ అభ్యర్థులకు టెన్త్, ఇంటర్మీడియట్, ఐటిఐ, డిప్లమా, డిగ్రీ ,బీటెక్, పీజీ చదివిన వారికి బెంగళూరు, చెన్నై ,హైదరాబాద్, తిరుపతిలో 1.8 నుంచి 2.4 ఎల్ పి ఏ వార్షిక వేతనంతో పనిచేసే విధంగా టాటా ఎలక్ట్రానిక్స్, ఫాక్స్ కాన్ , విస్టన్, రేమోండ్స్, మదర్ సన్, టిసిఎల్ , నియో లింక్ , ఫాక్స్ లింక్ కంపెనీలలో ఉద్యోగంలో కొరకు జాబ్ మేళా నిర్వహించబడుతుంది. అలాగే స్థానికంగా మహిళల ఉద్యోగాల కొసం లోకల్ జాబ్స్ తో జాబ్ మేళా కూడా నిర్వహించబడుతుంది. ఈ లోకల్ జాబ్ మేళాలో భాగంగా 1)25 సంవత్సరాల లోపు పదవ తరగతి చదివి జిడిఏ సర్టిఫికెట్ కలిగిన మహిళా అభ్యర్థులకు జీడి అసిస్టెంట్గా, 30 సంవత్సరాల లోపు జిఎన్ఎమ్, బిఎస్సి నర్సింగ్ చదివిన మహిళా అభ్యర్థులకు నర్స్ పోస్టులకు కిమ్స్ హాస్పిటల్ లోనూ,2)30 సంవత్సరాల లోపు 10వ తరగతి చదివిన మహిళా అభ్యర్థులకు మోర్ ,విజేత, విశాల్, డిమార్ట్ ,విక్టరీ బజార్ ఫ ,వసుధ, క్రోమ్, ట్రెండ్స్ వంటి షాపింగ్ మాల్స్ నందు వివిధ ఉద్యోగాల కొరకు, 3)35 సంవత్సరాల లోపు బీఫార్మసీ, డి ఫార్మసీ చదివిన మహిళా అభ్యర్థులకు అపోలో ఫార్మసీలో ఫార్మసిస్టులుగాను, 4)50 సంవత్సరాలు లోపు పదో తరగతి చదివిన మహిళా అభ్యర్థులకు హెచ్పిసిఎల్, ఐఓసీఎల్ ,బిపిసిఎల్, రిటైల్ పెట్రోల్ బంక్ అవుట్లెట్లో కస్టమర్ అటెండెంట్గా ఉద్యోగాల కొరకు ఇంటర్వ్యూలు నిర్వహించబడుతున్నవి. లోకల్ జాబ్స్ లో ఎంపికైన వారందరూ అమలాపురం, రాజమండ్రి ,కాకినాడ, మండపేట ,రామచంద్రపురం, మొత్తంగా ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో సుమారు పదివేల నుంచి 15 వేల జీతంతో పనిచేయాల్సి ఉంటుంది. మిగతా వివరాలకు 9515481671 నెంబర్ లో సంప్రదించగలరు.

# శిక్షణా తరగతుల ద్వారా నాయకత్వ లక్షణాలు

● రామచంద్రపురం నుంచి మంగళగిరి శిక్షణా తరగతులకు తరలివెళ్లిన టీడీపీ పార్టీ శ్రేణులు

● జెండా ఊపి వాహనాన్ని ప్రారంభించిన కూటమిపార్టీ సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యం



**రామచంద్రపురం,మార్చి 4 (వార్తాప్రభ) :** పార్టీ శిక్షణా తరగతుల ద్వారా నాయకత్వ లక్షణాలు పెంపొందించుకోవచ్చునని కూటమి పార్టీ సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యం పేర్కొన్నారు. మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో ఈ నెల 5, 6 తేదీలలో నిర్వహించనున్న శిక్షణా తరగతులకు రామచంద్రపురం నియోజకవర్గం నుంచి పలువురు నాయకులు, క్లస్టర్ ఇన్చార్జిలు బయలుదేరి వెళ్లే వాహనాన్ని వాసంశెట్టి సత్యం, ఏఎంసీ చైర్మన్ అక్కల రిశ్వంత్ రాయ్, పట్టణ అధ్యక్షులు ఉండవల్లి శివ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా వాసంశెట్టి సత్యం మాట్లాడుతూ, పార్టీ బలోపేతం, నాయకులు, కార్యకర్తల మధ్య సమన్వయం పెంపు, ప్రభుత్వ పథకాలపై స్పష్టమైన అవగాహన, ప్రజలతో మరింత సాన్నిహిత్యం పెంచడం లక్ష్యంగా ఈ శిక్షణా తరగతులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆధునిక రాజకీయ పరిస్థితుల్లో సోషల్ మీడియా వినియోగం, బూత్ స్థాయి బలోపేతం, ఎన్నికల వ్యూహాలు, ప్రజా సమస్యల పరిష్కారంలో చురుకుదనం వంటి అంశాలపై ప్రత్యేక మార్గదర్శకాలు అందజేయబడతాయని పేర్కొన్నారు. ఏఎంసీ చైర్మన్ అక్కల రిశ్వంత్ రాయ్ మాట్లాడుతూ పార్టీ సిద్ధాంతాలను ప్రతి గ్రామం, ప్రతి వార్డుకు చేర్చే బాధ్యత క్లస్టర్ ఇన్చార్జిలదేనని, శిక్షణ ద్వారా వారికి మరింత స్పష్టత, ధైర్యం, నాయకత్వ నైపుణ్యాలు పెంపొందుతాయని అన్నారు. రామచంద్రపురం నియోజకవర్గం నుంచి భారీ స్థాయిలో నాయకులు పాల్గొనడం పార్టీ పట్ల ఉన్న అంకితభావాన్ని సూచిస్తుందని పేర్కొన్నారు. శిక్షణా తరగతులకు హాజరవుతున్న వారిలో నాయకులు మేడిశెట్టి సూర్యనారాయణ, కంచుమర్తి బాబురావు, పెంకె సాంబశివరావు చెల్లి గోపాలకృష్ణ పలివెల ప్రకాష్, వనుం వీరబ్రహ్మం, పలివెల రాజు, సలాది సాయిబాబా, సలాది పట్టాభిరామయ్య, మరివాడ సూరిబాబు తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో వాసంశెట్టి సత్యం, అక్కల రిశ్వంత్ రాయ్, ఉండవల్లి శివ, చందమామ వాసు, కవల నానాజీ, గేదల దొరబాబు తదితరులు పాల్గొన్నారు. పార్టీ మరింత బలోపేతం దిశగా ఈ శిక్షణా తరగతులు ఒక మైలురాయిగా నిలుస్తాయని నాయకులు ఆశాభావం వ్యక్తం చేశారు.

# రోడ్డు భద్రతా నియమాల ఉల్లంఘనపై కఠిన చర్యలు తీసుకోవాలి: కలెక్టరు ఆర్.మహేష్



**అమలాపురం,మార్చి 4 (వార్తాప్రభ) :** జిల్లా రోడ్డు రవాణా సంస్థ అధికారులు వాహనదారులకు, ప్రజలకు అందిస్తున్న సేవలలో నాణ్యత, పారదర్శకత పెంచి వేగవంతమైన సేవల ద్వారా మెరుగైన పనితీరు కనపరచాలని జిల్లా కలెక్టర్ ఆర్. మహేష్ కుమార్ ఆదేశించారు. బుధవారం స్థానిక కలెక్టరేట్ నందు జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జిల్లా రోడ్డు రవాణా సంస్థ, రావులపాలెం, రామచంద్రపురం, మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ల కార్యాలయాల పనితీరుపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాహనాల రిజిస్ట్రేషన్, లైసెన్స్ జారీ ప్రక్రియలు వేగవంతం చేస్తూ సకా లంలో పూర్తి చేయా లన్నారు. పెండింగ్ దర ఖాస్తులను నిర్దిష్ట గడువులో పరిష్కరించాలని సూ చించారు .రోడ్డు భద్రతా నియమాల ఉల్లంఘనల పట్ల అపరాధపు రుసుములు విధించడం తోపాటు కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశిం చారు.ఆన్లైన్ సేవలను ప్రజ లకు సులభంగా అందు బాటు లో ఉంచాలని సూచించారు. అవినీతి రహిత సేవలు అందించేందుకు పర్యవేక్షణ వ్యవస్థను బలోపేతం చేయాలని పేర్కొన్నారు.ప్రజల సమయాన్ని ఆదా చేసే విధంగా పారదర్శక వ్యవస్థలు అమలు చేయాలని, ఫిర్యాదులపై తక్షణ చర్య లు తీసుకోవాలని అధి కారులకు సూచించారు. రోడ్డు ప్రమాదాలను తగ్గించేందుకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని కూడా సూచించారు. రవాణా సేవల సామర్థ్యం వాహనాల ఫిట్నెస్ ధ్రువ పత్రాలు లైసెన్సులు జారీ సవ్యంగా చేపడుతూ రోడ్డు భద్రతా చర్యల్లో మెరుగైన పురోగతి కనబరచాలన్నారు. హెల్మె ట్ , సీట్ బెల్ట్ ధరించడం రోడ్డు నియమ నిబంధనలు ఉల్లంఘించి వాహనాలు నడిపే వారిపై కఠిన చర్యలు తీసుకుంటూ ప్రమాదాల సంఖ్యను గణనీయంగా తగ్గించి రక్షణతో కూడిన రవాణా వ్యవస్థను తీసుకుని రావాలన్నారు.రోడ్డు భద్రతా మాసోత్సవా లు- 2026లో ప్రజలకు రహదారి భద్రత నియమావళి పట్ల అవగాహన పెంపొందించాలన్నారు.బ్లాక్ స్పాట్లలో రోడ్డు ప్రమాదాల నివారణ కు మరిన్ని భద్రత చర్యలు తీసుకోవాలన్నారు.ఆర్టిసి బస్సుల్లో జీరో ప్రమాదాల లక్ష్యంతో డ్రైవర్ల శిక్షణను బలోపేతం చేయాలన్నారు. ప్రజా రవాణా వ్యవస్థను సరుకుల రవాణా వ్యవస్థ లను మరింత శక్తివంతం చేయా లన్నారు. ఆటో డ్రైవర్ల సేవలో (వాహన మిత్ర) భాగంగా అర్హులైన వారందరికీ రూ. 15,000 గ్రాంట్ అందిస్తూ జిల్లా రవాణా శాఖ పరంగా జిల్లాను ముందు వరుసలో నిలపాల న్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రోడ్డు రవాణా అధికారి దేవిశెట్టి శ్రీనివాసరావు, మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్లు రాజేంద్ర ప్రసాద్ ,శ్రీనివాసరావు, రవికుమార్, కౌశిక్ తదితరులు పాల్గొన్నారు.

# స్వచ్ఛ సర్వేక్షణలో అత్యుత్తమ ర్యాంకు లక్ష్యంగా కార్పొరేషన్ చర్యలు: కమిషనర్ సత్యనారాయణ



**కాకినాడ,మార్చి 4 (వార్తాప్రభ) :** స్వచ్ఛ సర్వేక్షణలో కాకినాడ నగరానికి అత్యుత్తమ ర్యాంకు సాధించేందుకు నగర ప్రజలు, వ్యాపారస్తులు,ప్రతి ఒక్కరూ సహకరించాలని కార్పొరేషన్ కమిషనర్ ఎన్.వి.వి. సత్యనారాయణ కోరారు. ఈ మేరకు బుధవారం కాకినాడ స్మార్ట్ సిటీ కార్యాలయంలో స్వయం సహాయక బృందాలతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. స్వచ్ఛ సర్వేక్షణ ప్రాముఖ్యత,నగర పరిశుభ్రత ప్రమాణాలు, ప్రజల భాగస్వామ్యం వంటి అంశాలపై కమిషనర్ పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా విస్తృతంగా అవగాహన కల్పించారు. మన కాకినాడ నగరాన్ని క్లిన్ సిటీగా తీర్చిదిద్దడంలో స్వయం సహాయక సంఘాలు కీలక పాత్ర పోషించాల్సి ఉందన్నారు.ప్రతి సంఘ సభ్యులు తమ తమ వార్డుల్లో విస్తృతంగా పర్యటిస్తూ పరిసరాల పరిశుభ్రత, త్రాగునీటి స్వచ్ఛత, చెత్త నిర్వహణ వంటి అంశాలపై ప్రజల్లో చైతన్యం కల్పించాలని సూచించారు.అలాగే ప్రజలు తమ సమస్యలను వెంటనే తెలియజేయడానికి ఉపయోగపడే 'పురమిత్ర' యాప్ వినియోగంపై విస్తృత ప్రచారం చేయాలని కోరారు.స్వచ్ఛతకు ప్రతి పౌరుడి భాగస్వామ్యం అవసరమని,సమిష్టి కృషితోనే ఉత్తమ ర్యాంక్ సాధ్యం అవుతుందని కమిషనర్ స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ కె.టి. సుధాకర్, డిప్యూటీ కమిషనర్ కె. శ్రీనివాస్, టి పి ఆర్ ఓ శైలజ,సిటీ మిషన్ మేనేజర్ డి.వెంకట్రాజు ఈగల్ టీం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# అసెంబ్లీ సమావేశాలు ప్రత్యక్షంగా వీక్షించినా వీరవల్లి వాణి విద్యా నికేతన్ స్కూల్ విద్యార్థులు



**హనుమాన్ జంక్షన్,మార్చి 4 (వార్తాప్రభ) :** ప్రభుత్వ విప్ గన్నవరం ఎమ్మెల్యే ప్రత్యేక చొరవతో బాపులపాడు మండలం వీరవల్లి వాణి విద్యా నికేతన్ స్కూల్ విద్యార్థులు, ఉపాధ్యాయులు అసెంబ్లీ సమావేశాలు ప్రత్యక్షంగా వీక్షించారు.అసెంబ్లీ సమావేశాలు వీక్షించి బయటకు వచ్చిన విద్యార్థుల అసెంబ్లీ సమావేశాలు అనుభవాలను ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు స్వయంగా అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు అన్ని విషయాలు పట్ల అవగాహన పెంపొందించుకుంటే భవిష్యత్తులో మంచి పౌరులుగా ఎదుగుతారని ఆశాభావం వ్యక్తం చేశారు.. అసెంబ్లీ సమావేశాలు వీక్షించేందుకు విద్యార్థులు చక్కటి అవకాశం కల్పించిన స్కూల్ కరస్పాండెంట్ నందిగం రవికుమార్ ప్రత్యేకంగా అభినందించారు.

# అయ్యప్ప ఆలయం వద్ద ప్రారంభమైన తిరు నక్షత్ర పూజలు



**కోడూరు,మార్చి 4 (వార్తాప్రభ) :** కోడూరు అయ్యప్పస్వామి దేవాలయం వద్ద స్వామివారి తిరునక్షత్రాన్ని పురస్కరించుకుని ప్రత్యేక పూజలు ప్రారంభించారు. ఆలయ అర్చకులు, వేద పండితులు గణపతి,షణ్ముఖ,మాలికాపు రత్తమ్మ ఆవాహిత దేవతలకు హోమములు జరుపుతున్నారు. అనంతరం స్వామి వారి మూలవిరాట్ కు పంచామృత అభిషేకం, భక్తులచే 108 లీటర్ల పాలతో అభిషేకం నిర్వహించనున్నట్లు ఆలయ ధర్మ కర్త బడే భావనారాయణ తెలిపారు. మధ్యాహ్నం అన్న ప్రసాద వితరణ ఏర్పాటు చేశామని తెలిపారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందించిన శాసనసభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్



**పెడన,మార్చి 4 (వార్తాప్రభ) :** ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా పేదలను ప్రభుత్వం ఆదుకుంటుందని శాసనసభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్ అన్నారు. ఆరోగ్యశ్రీ పథకం వర్తించని వారికి సీఎం రిలీఫ్ ఫండ్ ఎంతగానో ఉపయోగపడుతుందని చెప్పారు.పెడన మండలం ఎస్ వి పల్లి గ్రామంలో బుధవారం నాడు సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేశారు.ఎస్ వి పల్లి గ్రామానికి చెందిన యార్లగడ్డ వీర వెంకటేశ్వరరావు కుటుంబానికి 2.40 లక్షలు చెన్నూరు గ్రామానికి చెందిన పొట్ల తాతరావు కుటుంబానికి 67 వేలు అందించారు. ఈ కార్యక్రమంలో శలపాటి ప్రసాద్ శీరం ప్రసాద్ కాగిత నాగేశ్వరావు పంద్రాజు లక్ష్మణ తదితరులు పాల్గొన్నారు..

# తిరువూరుకు కొత్త ఆర్డీఓగా కే. పోసి బాబు నియామకం



**తిరువూరు,మార్చి 4 (వార్తాప్రభ) :** ఎన్టీఆర్ జిల్లా తిరువూరు రెవెన్యూ డివిజన్కు కొత్త రెవెన్యూ డివిజనల్ అధికారిగా శ్రీ కే. పోసి బాబు ఈరోజు ఉదయం బాధ్యతలు స్వీకరించారు. ప్రస్తుతం ఆయన విజయవాడ లో ఫారెస్ట్ సెటిల్మెంట్ అధికారిగా విధులు నిర్వహిస్తున్నారు. పరిపాలనా అనుభవం కలిగిన అధికారి అయిన పోసి బాబు గారి నియామకం తిరువూరులో పరిపాలన మరింత సమర్థవంతంగా సాగేందుకు దోహదం చేస్తుందని అధికారులు అభిప్రాయపడుతున్నారు. ఇప్పటి వరకు తిరువూరు ఆర్డీఓగా సేవలందించిన కుమారి కె. మాధురి ఉన్నత చదువుల నిమిత్తం సెలవుపై వెళ్లారు. ఆమె పదవీకాలంలో పలు అభివృద్ధి కార్యక్రమాలు, ప్రజా సమస్యల పరిష్కారంలో చురుకైన పాత్ర పోషించినట్లు స్థానికులు గుర్తు చేస్తున్నారు. కొత్తగా బాధ్యతలు స్వీకరించిన పోసి బాబు గారు ప్రజలకు అందుబాటులో ఉంటూ పారదర్శకంగా సేవలందిస్తామని తెలిపారు. అధికారులు, సిబ్బంది ఆయనకు స్వాగతం పలికి శుభాకాంక్షలు తెలియజేశారు.

# చెరువులో పడి ముగ్గురు విద్యార్థుల మృతి

● హోలీ రంగులు కడుక్కోవడానికి వెళ్లినప్పుడు ఘటన



**గన్నవరం, మార్చి 4 (వార్తాప్రభ) :** ప్రమాదవశాత్తు కాలు జారి చెరువులో పడి ముగ్గురు విద్యార్థులు మృతిచెందారు. ఈ ఘటన కృష్ణా జిల్లా గన్నవరం మండలం చిక్కవరం శివారు కంద్రికలో మంగళవారం చోటుచేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం.. గ్రామానికి చెందిన బోళ్ల మోహన్సాయి (16), ముచ్చు వెంకట జోసఫ్ (16), దుప్పుల వినయ్ కుమార్ (12) గొల్లనపల్లి జడ్పీ ఉన్నత పాఠశాలలో చదువుతున్నారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు హోలీ రంగులు చల్లుకుని.. తర్వాత శుభ్రం చేసుకునేందుకు సుందరి చెరువు వద్దకు వెళ్లారు. ప్రమాదవశాత్తు కాలు జారి చెరువులో పడ్డారు. ఎంతసేపటికీ రాకపోవడంతో రాత్రి 7 గంటల సమయంలో తల్లిదండ్రులు ఆరా తీయగా చెరువు వద్దకు వెళ్లినట్లు గ్రామస్థులు చెప్పారు. చెరువులో గాలింపు చేపట్టగా తొలుత వినయ్కుమార్, వెంకట జోసఫ్ మృతదేహాలను, రాత్రి 10:30 గంటలకు మోహన్సాయి మృతదేహాన్ని గుర్తించారు. కుమారులు కళ్లముందు విగతజీవులుగా పడి ఉండడంతో తల్లిదండ్రుల రోదన చూపరులను కంటతడి పెట్టించింది.

# రైతులకు రాజముద్రతో పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణి



**పెడన,మార్చి 4 (వార్తాప్రభ) :** బందరు నార్త్ మండలం బొర్రపోతుపాలెం గ్రామంలో రీసర్వే పూర్తయిన 525 మంది రైతులకు ప్రభుత్వ రాజముద్రతో కూడిన కొత్త పట్టాదారు పాస్ పుస్తకాలను బుధవారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన కృష్ణా జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యదర్శి గోపు సత్యనారాయణ రైతులకు పాస్ పుస్తకాలను అందజేశారు. గత ప్రభుత్వ తీరుపై గోపు సత్యనారాయణ ధ్వజమెత్తారు. గత ప్రభుత్వ పాలనలో రైతుల పాస్ పుస్తకాలపై వ్యక్తిగత ముద్రలు వేసి రాజ్యాంగ విలువులను పక్కన పెట్టారని విమర్శించారు. కానీ ప్రస్తుత కూటమి ప్రభుత్వంలో ప్రజాస్వామ్యబద్ధంగా కేవలం ప్రభుత్వ రాజముద్రను మాత్రమే ముద్రించి రైతులకు గౌరవప్రదంగా పాస్ పుస్తకాలు ఇస్తున్నామని ఆయన స్పష్టం చేశారు. రైతుల ఆస్తి హక్కు పత్రాలపై రాజకీయ నాయకుల బొమ్మలు ఉండకూడదన్నదే తమ ప్రభుత్వ లక్ష్యమని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బందరు మార్కెట్ యార్డ్ చైర్మన్ కుంచె దుర్గాప్రసాద్ మండల టిడిపి అధ్యక్షుడు కాగిత వెంకటేశ్వరరావు బందరు క్లస్టర్ ఇంచార్జ్ తలారి సోమశేఖర్ లంకే శేషగిరి గ్రామ అధ్యక్షులు సునీల్, నీటి సంఘం అధ్యక్షులు కుంభం రామస్వామి లంకే హరి రెవెన్యూ విభాగం నుండి ఆర్.ఐ జనార్ధనరావు వి.ఆర్.ఓ మోహనరావు మరియు స్వర్ణ గ్రామ సచివాలయ సిబ్బంది ఈ పంపిణీ ప్రక్రియను పర్యవేక్షించారు. సుమారు రెండు సంవత్సరాల క్రితం రీసర్వే పూర్తయిన భూములకు సంబంధించి ఈ పంపిణీ జరగడంతో రైతులు హర్షం వ్యక్తం చేశారు.


# ఆర్టీసీ ప్రత్యేక పుణ్యక్షేత్ర యాత్రలు!!

- అరుణాచలం నుండి కన్యాకుమారి వరకు
- కాశీ - అయోధ్య దర్శనం
- ఇంటికే భద్రాద్రి రామయ్య కళ్యాణ తలంబ్రాలు
- గోదావరిఖని డిపో మేనేజర్ నాగభూషణం



**పెద్దపల్లి/ గోదావరిఖని: మార్చి 4 (వార్తాప్రభ ప్రతినిధి)**రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ గోదావరిఖని నుండి మార్చి నెలలో రెండు ప్రత్యేక పుణ్యక్షేత్ర యాత్రలకు ప్రత్యేక బస్సు సౌకర్యం కల్పిస్తున్నట్లు డిపో మేనేజర్ నాగభూషణం ప్రకటనలో వివరాలను వెల్లడించారు. మొదటి యాత్ర మార్చి 8న మధ్యాహ్నం 1 గంటకు గోదావరిఖని నుండి ప్రారంభమై అరుణాచలం, రామేశ్వరం, కన్యాకుమారి వంటి పది ప్రముఖ క్షేత్రాలను సందర్శించి మార్చి 14న తిరిగి చేరుకుంటుంది. దీనికి పెద్దలకు రూ. 10,000, పిల్లలకు రూ. 6,500 చార్జీగా నిర్ణయించారు. రెండవ యాత్ర మార్చి 21న ప్రారంభమై 6 రోజుల పాటు మైహార్, వారణాసి, అయోధ్య వంటి క్షేత్రాల మీదుగా సాగుతుంది, దీని ధర పెద్దలకు రూ. 6,600 మరియు పిల్లలకు రూ. 4,000గా ఉంది. వీటితో పాటు శ్రీరామనవమి సందర్భంగా భద్రాచలం సీతారామచంద్రుల కళ్యాణ తలంబ్రాలను నేరుగా ఇంటికే పొందేందుకు రూ. 151 చెల్లించి బుక్ చేసుకునే సదుపాయం కల్పించారు. ఆసక్తి గల భక్తులు మరిన్ని వివరాల కోసం 7382847596 లేదా 7013504982 నంబర్లను సంప్రదించవచ్చని లేదా ఆర్టీసీ వెబ్‌సైట్‌లో టిక్కెట్లు బుక్ చేసుకోవాలని డిపో మేనేజర్ సూచించారు.

## అర్హులైన ప్రతి ఒక్కరూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి -ఎమ్మెల్యే గాంధీ





**శేరిలింగంపల్లి,మార్చి 4 (వార్తాప్రభ):** శేరిలింగంపల్లి మండలం పరిధిలోని కొండాపూర్,గచ్చిబౌలి,శేరిలింగంపల్లి, మాదాపూర్, మియాపూర్, హఫీజ్ పేట,చందానగర్,భారతీనగర్ (పార్ట్) డివిజన్లకు చెందిన 40 మంది లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మీ/షాది ముబారక్ పథకం కింద రూ.40,04,640 ఆర్థిక సహాయాన్ని మియాపూర్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో చెక్కుల రూపంలో అందజేశారు.ఈ కార్యక్రమంలో పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ,తాజా మాజీ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్,సీనియర్ నాయకుడు రఘునాథ్ రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆరెకపూడి గాంధీ మాట్లాడుతూ పేదల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని, అర్హులైన ప్రతి ఒక్కరూ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు,మహిళలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

## జవహర్ నగర్‌లో.... జోరుగా హోలీ సంబరాలు

**హోలీ సంబరాల్లో... జవహర్ నగర్ కాలనీలు.**



**జవహర్ నగర్, మార్చి 4: (వార్తా ప్రభ)**జవహర్ నగర్ ప్రాంతంలో హోలీ పండుగను స్థానికులు ఘనంగా, ఆనందోత్సాహాల తోజరుపుకున్నారు. చిన్నారులు నుంచి పెద్దల వరకు రంగుల వర్షంలో తడిసిముద్దవుతూ "హ్యాపీ హోలీ" శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు.ఉదయం నుంచే యువతులు, యువకులు బృందాలుగా చేరి ఒకరిపై ఒకరు రంగులు చల్లుకుంటూ నృత్యాలు చేశారు. సంప్రదాయ పాటలు, డీజే సంగీతం మధ్య వాతావరణం ఉత్సాహభరితంగా మారింది. మహిళలు ప్రత్యేకంగా తయారు చేసిన పిండివంటలు, స్వీట్లు పంచుకుంటూ పండుగను ఆనందంగా గడిపారు.పర్యావరణ హిత హోలీకి ప్రాధాన్యత ఇస్తూ సహజ రంగులను మాత్రమే ఉపయోగించాలని నిర్వాహకులు పిలుపునిచ్చారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా స్థానిక పోలీసుల పర్యవేక్షణలో వేడుకలు ప్రశాంతంగా ముగిశాయి.సమాజంలో ఐక్యత, సౌభ్రాతృత్వానికి ప్రతీకగా నిలిచే హోలీ పండుగను జవహర్ నగర్ ప్రజలు ఉత్సాహంగాజరుపుకోవడం విశేషంగా నిలిచింది. ఈ కార్యక్రమంలో జవహర్ నగర్ కాంగ్రెస్ అధ్యక్షులు మల్లెపూలు శ్రీకాంత్ యాదవ్ మరియు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణను పకడ్బందీగా అమలు చేయాలి

**కామారెడ్డి,మార్చి 04.** (వార్తా ప్రభ)పాఠశాలలు, వసతి గృహాలపై నిరంతర పర్యవేక్షణ అవసరం99 రోజుల కార్యాచరణ ప్రణాళికపై జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ బుధవారం కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు

# రోడ్ల వెడల్పు పార్కింగ్ కోసమేనా!!

● మున్సిపల్ ఆఫీస్ ముందే 'రూల్స్' మటాష్ ● నడి రోడ్డుపైనే వాహనాల బారులు ● ప్రైవేట్ బ్యాంకుకు ఉచిత పార్కింగ్ రోడ్ ● చూసీచూడనట్లు వ్యవహరిస్తున్న యంత్రాంగం ● సామాన్యుడికి ఒక రూల్.. బడా సంస్థలకు మరో రూలా ● చట్టం ఎక్కడ, ఎప్పుడు, ఎలా చుట్టమైంది? ● పార్కింగ్ లేని బ్యాంకుకు పర్మిషన్ ఎలా? ● నిబంధనల వెనుక అసలు మర్మమేమిటి? ● వీరికే ఎందుకంత స్పెషల్ ఎక్సంప్షన్?



**పెద్దపల్లి/ గోదావరిఖని: మార్చి 4 (వార్తాప్రభ ప్రతినిధి)** పట్టణాల్లో పెరుగుతున్న ట్రాఫిక్ రద్దీని దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం కోట్ల రూపాయల ప్రజా ధనాన్ని ఖర్చు చేసి రోడ్ల వెడల్పు పనులు చేపడుతుంటే, క్షేత్రస్థాయిలో ఆ వెడల్పైన రోడ్లు కాస్తా ప్రైవేట్ వాహనాల పార్కింగ్ అడ్డాలుగా మారిపోతుండటం విచారకరం. మరీ ముఖ్యంగా నిబంధనలను కఠినంగా అమలు చేయాల్సిన మున్సిపల్ కార్యాలయం కళ్ళ ముందే ట్రాఫిక్ రూల్స్ యథేచ్ఛగా తుంగలో తొక్కుతున్నా అధికారులు మిన్నకుండిపోవడం అనేక అనుమానాలకు తావిస్తోంది. స్థానిక మున్సిపల్ ఆఫీస్ ఎదురుగా ఒక ప్రైవేట్ బ్యాంకు వద్ద నిత్యం వాహనాలు నడిరోడ్డుపైనే బారులు తీరుతుండటంతో సామాన్య పాదచారులు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కనీస పార్కింగ్ స్థలం కూడా లేని సదరు ప్రైవేట్ బ్యాంకుకు భవన నిర్మాణ అనుమతులు అసలు ఎలా ఇచ్చారు? నిబంధనల ప్రకారం పార్కింగ్ వదిలితేనే అనుమతులు ఇవ్వాలి , మరి ఈ బ్యాంకు విషయంలో ఆ రూల్స్ ఎందుకు వర్తించలేదు? అనే ప్రశ్నలు ఇప్పుడు పట్టణ ప్రజల్లో వెల్లువెత్తుతున్నాయి. అసలు ఆ భవనానికి అనుమతులు ఉన్నాయా లేక ఏవైనా అడ్డదారిలో మేనేజ్ చేశారా అన్నది చర్చనీయాంశంగా మారింది. సాధారణ ప్రజలు రోడ్డుపై బండి ఆపితే చలాన్లతో విరుచుకుపడే ట్రాఫిక్ పోలీసులు, మున్సిపల్ యంత్రాంగం, ఈ ప్రైవేట్ సంస్థ వద్ద జరుగుతున్న ఉల్లంఘనలపై ఎందుకు మౌనం వహిస్తున్నారో అర్థం కావడం లేదు. వీరు ప్రభుత్వానికి ఏమైనా అతీతులా లేక అధికారుల ఆశీస్సులు వీరిపై మెండుగా ఉన్నాయా అని జనం ముక్కున వేలేసుకుంటున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి, నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చర్యలు తీసుకోవాలని, రోడ్లను ఆక్రమించి చేస్తున్న పార్కింగ్‌ను తక్షణమే అరికట్టాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

# నిబంధనలు బార్యాక్స్..!!

● గ్యాస్ మాఫియా గుప్పిట్లో సామాన్యుడి సబ్సిడీ ● హోటళ్లలో బాహాటంగా డొమెస్టిక్ సిలిండర్ల వినియోగం ● భూతద్దం పెట్టి వెతికిన కనిపించని కమర్షియల్ సిలిండర్లు ● గ్యాస్ ఏజెన్సీల అండతోనే అక్రమ తరలింపు? ● నిఘా ఎక్కడ? తనిఖీలు ఏవి? ● ప్రభుత్వ జీతాలు దండగ.. అధికారులను సస్పెండ్ చేయాల్సిందే





**పెద్దపల్లి/ గోదావరిఖని: మార్చి 4 (వార్తాప్రభ ప్రతినిధి)** గోదావరిఖని పారిశ్రామిక ప్రాంతంలో వాణిజ్య సిలిండర్ల ధరలకు వెరసి, నిబంధనలను తుంగలో తొక్కుతూ టిఫిన్ సెంటర్ల నుంచి టీ కొట్టుల వరకు, మిర్చి బండిల నుండి ఫాస్ట్ ఫుడ్ సెంటర్ల వరకు, కర్రీ పాయింట్ల నుండి నాన్ వెజ్ ఫ్రై కొట్టుల వరకు ప్రతిచోటా గృహ వినియోగ గ్యాస్ సిలిండర్లే దర్శనమిస్తున్నాయి. వాస్తవానికి హోటళ్లు, క్యాంటీన్లు, మిర్చి బండ్లు వంటి వ్యాపారాల కేంద్రాలలో కేవలం కమర్షియల్ సిలిండర్లను మాత్రమే వాడాలనే నిబంధన ఉన్నప్పటికీ, ప్రస్తుతం ఏ వీధిలో చూసినా డొమెస్టిక్ సిలిండర్లు బాహాటంగానే వినియోగిస్తున్నారు. సామాన్యులకు అందాల్సిన సబ్సిడీ గ్యాస్‌ను వ్యాపారస్తులు అడ్డదారిలో తక్కువ ధరకు పొందుతూ సొమ్ము చేసుకుంటుంటే, సంబంధిత పౌరసరఫరా శాఖ అధికారులు మాత్రం ఏమీ తెలియనట్లు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తుండటం విమర్శలకు తావిస్తోంది. ఎక్కడో ఒకచోట తనిఖీలు చేసి మమ అనిపించడం తప్ప, క్షేత్రస్థాయిలో జరుగుతున్న ఈ భారీ అవినీతిని అరికట్టడంలో అధికార యంత్రాంగం పూర్తిగా విఫలమైందనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ముఖ్యంగా గ్యాస్ ఏజెన్సీల నిర్వాహకుల అండదండలతోనే గృహ వినియోగ సిలిండర్లు నల్లబజారుకు తరలుతున్నాయని, వీటిని అరికట్టాల్సిన విజిలెన్స్ విభాగానికి కళ్లు మూసుకుపోయాయా అని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అధికారుల నిర్లక్ష్యం వల్ల ప్రభుత్వ ఖజానాకు భారీ గండి పడుతుండటంతో పాటు, ప్రమాదకర రీతిలో సిలిండర్ల వినియోగం జరుగుతున్నా పట్టించుకోని అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ప్రజాధనాన్ని జీతాల రూపంలో తీసుకుంటూ విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తున్న ఇటువంటి అధికారుల వల్ల వ్యవస్థ భ్రష్టు పడుతోందని, తక్షణమే వారిని విధుల నుండి సస్పెండ్ చేయాలని ప్రజా సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి పట్టణంలోని అన్ని టిఫిన్ సెంటర్లు, టీ హోటళ్లపై ఆకస్మిక దాడులు నిర్వహించి, అక్రమంగా గృహ వినియోగ సిలిండర్లు వాడుతున్న వారిపై కఠినమైన క్రిమినల్ కేసులు నమోదు చేయాలని, గ్యాస్ మాఫియాకు సహకరిస్తున్న సిబ్బందిని ఏరిపారేయాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

# యువతే దేశ భవిష్యత్తు!!

● గోదావరిఖనిలో వికసిత్ భారత్ యూత్ పార్లమెంట్ ● పోటీల పోస్టర్‌ను ఆవిష్కరించిన మేయర్, ఎన్టీపీసీ ఈడీ ● విజేతలకు రాష్ట్ర స్థాయికి అవకాశం






**పెద్దపల్లి/ గోదావరిఖని: మార్చి 4 (వార్తాప్రభ ప్రతినిధి)** గోదావరిఖని ప్రభుత్వ డిగ్రీ కళాశాల వేదికగా మార్చి 5న నిర్వహించనున్న "వికసిత్ భారత్ యూత్ పార్లమెంట్–2026" పెద్దపల్లి జిల్లా స్థాయి పోటీల వాల్ పోస్టర్‌ను రామగుండం మేయర్ మహంకాళి స్వామి, ఎన్టీపీసీ ఈడీ చందన్ కుమార్ సమంత, శాతవాహన వర్సిటీ పీజీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఈ. మనోహర్ వేర్వేరు కార్యక్రమాల్లో ఆవిష్కరించారు. 2047 నాటికి భారతదేశాన్ని అభివృద్ధి చెందిన దేశంగా మార్చడంలో యువతను భాగస్వాములను చేస్తూ, వారిలో నాయకత్వ లక్షణాలను పెంపొందించడమే ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశ్యమని నిర్వాహకులు తెలిపారు. ఈ మెగా ఈవెంట్‌లో పాల్గొనే 18 నుండి 25 ఏళ్ల లోపు యువతీ యువకులు మై భారత్ పోర్టల్‌లో తమ పేర్లను నమోదు చేసుకోవాలని, జిల్లా స్థాయిలో "యాభై ఏళ్ల అత్యవసర పరిస్థితి: భారత ప్రజాస్వామ్యం నేర్చుకున్న పాఠాలు" అనే అంశంపై తెలుగు, హిందీ, ఇంగ్లీష్ భాషల్లో (ఏదైనా ఒక భాష) 3 నిమిషాల పాటు ప్రసంగించాల్సి ఉంటుందని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జై కిషన్ ఓజా వివరించారు. నిపుణులైన ఐదుగురు న్యాయ నిర్ణేతలు కంటెంట్, కమ్యూనికేషన్, బాడీ లాంగ్వేజ్ వంటి ఆరు అంశాల ఆధారంగా కేటాయించే 100 మార్కులలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన ఐదుగురిని రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక చేస్తారని, అక్కడ "కేంద్ర బడ్జెట్ 2026 – వికసిత్ భారత్ 2047 దిశగా యువత సాధికారత" అనే అంశంపై పోటీలు ఉంటాయని తెలిపారు. రాష్ట్ర స్థాయి పోటీల తేదీలు, వేదిక వివరాలను కరీంనగర్ జిల్లా యూత్ ఆఫీసర్ ద్వారా వెల్లడిస్తామని, ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ సాంబశివరావు, లెక్చరర్ డాక్టర్ జి. సుబ్బారావు, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొని యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# నిర్మల్ పట్టణ అభివృద్ధికి సహకరించండి...

**నిర్మల్, మార్చి 04 (వార్తా ప్రభ):** నిర్మల్ పట్టణము పై ప్రత్యేక శ్రద్ధ చూపి అభివృద్ధికి సహకరించాలని ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఇంచార్జి మంత్రిని మున్సిపల్ చైర్మన్ అప్పాల కావ్య, వైస్ చైర్మన్ అప్పాల గణేష్ చక్రవర్తిలు కోరారు. నిర్మల్ నియోజకవర్గ ఇంచార్జి శ్రీహరి రావు, మాజీ మంత్రి వేణుగోపాల చారితో కలిసి మంత్రి జూపల్లిని కలుసుకున్నారు. నిర్మల్ అభివృద్ధి తో పాటు పట్టణంలోని చారిత్రకమైన శ్యామ్ ఘడ్ , బత్తీస్ ఘడ్ లను పర్యాటక కేంద్రాలుగా అభివృద్ధి చేయాలని విన్నవించారు. అందుకు మంత్రి సానుకూలంగా స్పందించినట్టు చైర్మెన్ అప్పాల కావ్య గణేష్ చక్రవర్తిలు పేర్కొన్నారు

బాధిత కుటుంబాలను పరామర్శించిన ఏనుగు మనోహర్ రెడ్డి వేములవాడ, మార్చి04: నేటి మన దేశ మ్ ప్రతినిధి వేములవాడ రూరల్ మండలం బొల్లారం గ్రామంలో మరణించిన తడిగొప్పుల దేవయ్య కుటుంబాన్ని బి ఆర్ ఎస్ సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి పరామర్శించి, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయన వెంట సర్పంచ్ సండే సారి సౌజన్య–మల్లికార్జున్, మాజీ సర్పంచ్ సుద్దాల లచ్చయ్య, ఇట్టిరెడ్డి రణధీర్ రెడ్డి, ఇసంపల్లి పరశురాం, చిలుక ప్రభాకర్, జూల బాలయ్య, గుడిసె దేవరాజు ,భగవాన్ తదితరులు ఉన్నారు.

వార్తా ప్రభ

# హైదరాబాద్

## హోలీ వేడుకల్లో పాల్గొన్న కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి.



**ఎల్బీనగర్/వార్తప్రభ(మార్చి 4):**హోలీ సందర్భంగా బుధవారం ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ఆధ్వర్యంలో హోలీ వేడుకలు ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఎమ్మెల్యేకు రంగులు అద్దుతూ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన హోలీ పండుగను శాంతియుతంగా జరుపుకోవాలని సూచించారు. అనంతరం మాడ్గుల మండలం బ్రాహ్మణపల్లి, కాశిగూడెం గ్రామాల ప్రజా ప్రతినిధులు ఆయనను కలుసుకుని శుభాకాంక్షలు తెలిపారు. లబ్ధిదారులకు ఎల్ఓసి పత్రాలను అందజేయగా, కార్యక్రమంలో వార్డు సభ్యులు, ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## చెడుపై మంచికి సంకేతం "హోలీ" పండుగ

● బిజెపి నేత రవికుమార్ శుభాకాంక్షలు



**శేరిలింగంపల్లి,మార్చి 4 (వార్తాప్రభ):**మసీద్‌బండ కార్యాలయంలో మియాపూర్, హఫీజ్‌పేట్ డివిజన్ల నాయకులు, గ్రామ మహిళలు, జీహెచ్ఎంసీ కార్మికులతో కలిసి హోలీ పండుగ సంబరాలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో బీజేపీ శేరిలింగంపల్లి అసెంబ్లీ ఇన్‌చార్జి రవికుమార్ యాదవ్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా రవికుమార్ యాదవ్ మాట్లాడుతూ హోలీ వసంత రుతువుకు స్వాగతం పలికే రంగుల పండుగ అని, చెడుపై మంచికి సంకేతమని పేర్కొన్నారు.కులమత భేదాలు లేకుండా అందరూ కలిసిమెలిసి ఆనందాలు పంచుకునే పండుగగా హోలీని జరుపుకోవాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## కొత్తపేటలో రంగుల సంబరం.. మారుతి నగర్‌లో ఘనంగా హోలీ వేడుకలు.



**ఎల్బీనగర్/వార్తప్రభ(మార్చి 4):**కొత్తపేట డివిజన్ పరిధిలో హోలీ వేడుకలు ఘనంగా నిర్వహించారు.మారుతి నగర్‌లో చిన్నారులు ఒకరిపై ఒకరు రంగులు చల్లుకుంటూ పండుగను ఆనందోత్సాహాలతో జరుపుకున్నారు. రంగుల కేళిలో మునిగిపోయిన చిన్నారుల సందడిని పెద్దలు ఆసక్తిగా వీక్షించారు. ఈ వేడుకల్లో విష్ణు తేజ, మోహిత్, ఉదయ్, కార్తికేయ తదితరులు పాల్గొని రంగులు పూసుకుంటూ హర్షోల్లాసంగా ఎంజాయ్ చేశారు.

## చంపాపేటలోని రెడ్డి కాలనీలో ఎస్ఎన్‌డీపీ పనులపై ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి అసంతృప్తి.



**ఎల్బీనగర్/వార్తప్రభ(మార్చి 4):**చంపాపేట డివిజన్ పరిధిలోని రెడ్డి కాలనీలో కొనసాగుతున్న ఎస్.ఎన్.డీ.పీ పనులను దేవిరెడ్డి సుధీర్ రెడ్డి పరిశీలించారు.ఈ సందర్భంగా పనుల నిర్వహణపై ఆయన అసంతృప్తి వ్యక్తం చేశారు. సరైన ముందస్తు ప్రణాళికలు లేకుండా పనులు ప్రారంభించారని, ప్రస్తుత పనుల్లో లెవెల్స్ సరిగా లేవని సూచించారు.ఎత్తుపల్లాలు పరిశీలించి నాణ్యతతో పనులు చేయాలని అధికారులకు ఆదేశించారు.పనులు మందకొడిగా సాగుతున్నాయని,వేగం పెంచాలని సూచిస్తూ,అవసరమైతే స్థానిక రిటైర్డ్ మున్సిపల్ అధికారుల సహకారం తీసుకోవాలని తెలిపారు.ఇప్పటికే కాలనీవాసులు ఇబ్బందులు పడుతున్నందున యుద్ధప్రాతిపదికన పనులు పూర్తి చేయాలని ఆదేశించారు.అలాగే రెడ్డి కాలనీ కమ్యూనిటీ హాల్‌కు అదనపు అంతస్తు నిర్మాణానికి ప్రతిపాదనలు పంపించి నిర్మాణం చేపడతామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, కాలనీవాసులు పాల్గొన్నారు.

# మంగళగిరి క్రికెట్ స్టేడియాన్ని స్పోర్ట్స్ హబ్ గా తీర్చిదిద్దుతాం

**ఆంధ్ర ప్రీమియర్ లీగ్-5 తొలి మ్యాచ్ మంగళగిరి స్టేడియం లోనే ప్రారంభం**

**రెండు నెలలలో స్టేడియంను పూర్తిగా ఆధునికరిస్తాం**





**విజయవాడ పశ్చిమ మార్చి 4 :(వార్తా ప్రభ ప్రతినిధి)**మంగళగిరి క్రికెట్ స్టేడియాన్ని స్పోర్ట్స్ తీర్చి దిద్దనున్నట్లు ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షులు , ఎంపీ కేశినేని శివనాద్ (చిన్ని), కార్యదర్శి సానా సతీష్ బాబు తెలిపారు. మంగళగిరి స్టేడియాన్ని బుధవారం కేశినేని శివనాద్ (చిన్ని), సానా సతీష్ బాబు ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ ప్రతినిధులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కేశినేని శివనాద్ (చిన్ని) మాట్లాడుతూ....మంగళగిరి క్రికెట్ స్టేడియాన్ని అధునాతన స్టేడియం గా తీర్చిదిద్దే పనులకు శ్రీకారం చుట్టినట్లు తెలిపారు. అమరావతిలో త్వరలో అంతర్జాతీయ క్రికెట్ స్టేడియం రానుందన్నారు. మంగళగిరి స్టేడియాన్ని లీగ్ మ్యాచ్లు, డొమెస్టిక్ మ్యాచులు ఆడే విధంగా ప్రభుత్వ సహకారంతో అభివృద్ధి చేస్తున్నామన్నారు. 2026 ఆంధ్ర ప్రీమియర్ లీగ్ సీజన్ – 5 త్వరలో రాష్ట్రంలో ప్రారంభం కానుందనీ,విశాఖపట్నం, మంగళగిరి, కడప స్టేడియాలలో మ్యాచ్లు జరగనున్నాయన్నారు. ఏపీఎల్ తొలి మ్యాచ్ జూన్ మూడో తేదీన మంగళగిరిలో జరగనుందన్నారు. ఆంధ్ర ప్రీమియర్ లీగ్ (ఏపీఎల్) తొలి మ్యాచ్ ప్రారంభం నాటికి మంగళగిరి స్టేడియం ను ఆధునికరించేందుకు ఈరోజు పనులు ప్రారంభించడం జరిగిందన్నారు. విశాఖపట్నం స్టేడియాన్ని 45 రోజుల్లో పూర్తిగా ఆధునికరించామని, అదేవిధంగా రానున్న రెండు నెలలలో ...మే నెల నాటికి మంగళగిరి స్టేడియం ఆధునీకరణ పనులు పూర్తి చేస్తామన్నారు. ఆధునికరించిన స్టేడియాన్ని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, స్థానిక శాసన సభ్యులు గా ఉన్న మంత్రి నారా లోకేష్ చేతుల మీదుగా ప్రారంభించేలా ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. స్టేడియంలో అత్యంత సౌకర్యవంతంగా మ్యాచులను వీక్షించేందుకు ప్రేక్షకులకు వసతులు కల్పిస్తున్నామని తెలిపారు. రూ. 5 కోట్ల రూపాయల వ్యయంతో ఏ పి ఎల్ సీజన్ నిమిత్తం లైట్లు, స్టాండ్లు ఏర్పాటు చేస్తున్నామన్నారు. మంగళగిరి స్టేడియం అభివృద్ధికి ప్రభుత్వ పరంగా పూర్తి సహకారం అందుతుందన్నారు. గౌరవ మంత్రి నారా లోకేష్, కేంద్ర మంత్రివర్యులు పెమ్మసాని చంద్రశేఖర్ సహకారంతో స్టేడియం దగ్గర రైల్వే ట్రాక్ పై ఆర్ఓబి సమకూరుతోందన్నారు. ఆధునికరించిన స్టేడియం ప్రారంభం నాటికి స్టేడియం దగ్గర రోడ్డు మరమ్మతులు పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ పక్షాన గౌరవ మంత్రి నారా లోకేష్ ను కోరనున్నట్లు వివరించారు. మంగళగిరి స్టేడియాన్ని రానున్న కాలంలో కేవలం క్రికెట్ మ్యాచులకే కాకుండా అన్ని రకాల స్పోర్ట్స్ ఆడుకునేలా స్పోర్ట్స్ కు కేంద్రంగా తీర్చిదిద్దనున్నట్లు చెప్పారు. మంగళగిరి స్టేడియం ఏ పి ఎల్ కు ప్రధాన కేంద్రంగా మారానుందన్నారు. ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ కార్యదర్శి సానా సతీష్ బాబు మాట్లాడుతూ..మంగళగిరి క్రికెట్ స్టేడియం ను స్పోర్ట్స్ సెంటర్ గా తీర్చిదిద్దే ప్రణాళికతో ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ ఉందన్నారు. రాష్ట్రంలోనే ప్రధానమైన స్పోర్ట్స్ హబ్ గా మంగళగిరి స్టేడియం తయారు కానుందన్నారు. 45 – 60 రోజుల వ్యవధిలో స్టేడియం రూపురేఖలు పూర్తిగా మారనున్నాయని చెప్పారు. Apl మ్యాచులు ఈ స్టేడియం నుంచి ప్రారంభం కానున్నాయని తెలిపారు. సుమారు 100 నుంచి 150 మంది క్రీడాకారులు బస చేసేలా, వైద్యులు, ఫిజియోథెరపిస్టులు స్టేడియంలో అందుబాటులో ఉండేలా చర్యలు చేపట్టామన్నారు. మూలపాడు స్టేడియాన్ని కూడా సెంటర్ ఆఫ్ ఎక్సలెన్సీ గా తీర్చిదిద్దే ఆలోచనతో ఏసీఏ ఉందన్నారు. మూలపాడు లో ఇప్పటికే రెండు గ్రౌండ్ లు ఉన్నాయనీ, ములపాడు స్టేడియంలో నూతనంగా అదనంగా 50 రూములు క్రీడాకారుల సౌకర్యార్థం నిర్మిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో........ ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ గిరీష్ డోంగ్రే, చీఫ్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ (సి ఏ ఓ) జై కిషన్, సి ఎఫ్ ఓ డి. విజయభాస్కర్, జిఎం గేమ్ డెవలపర్ ఎంఎస్ కుమార్, జిఎం గ్రౌండ్స్ డి శివకుమార్, ఏసీ ఏ ప్రతినిధులు పాల్గొన్నారు.

## మూలపాడు క్రికెట్ స్టేడియాన్ని సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ గా తీర్చిదిద్దుతాం

**స్టేడియంలో క్రీడాకారులకు వసతుల కల్పన దిశగా చర్యలు చేపట్టాం - ఎంపీ కేశినేని శివనాథ్**





**ఇబ్రహీంపట్నం మార్చి 04 (వార్తా ప్రభ ప్రతినిధి):**ఎన్టీఆర్ జిల్లాలోని మూలపాడు క్రికెట్ స్టేడియాన్ని సెంటర్ ఆఫ్ ఎక్సలెన్సీగా తీర్చిదిద్దనున్నట్లు ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షులు, విజయవాడ ఎంపీ కేశినేని శివనాద్ ( చిన్ని), అసోసియేషన్ కార్యదర్శి సానా సతీష్ బాబు తెలిపారు.మూలపాడు క్రికెట్ స్టేడియాన్ని ఆంధ్ర క్రికెటర్ అసోసియేషన్ ప్రతినిధులు, ఆర్కిటెక్ట్, ఇంజనీర్లతో కలిసి కేశినేని చిన్ని, సానా సతీష్ బాబు బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా అసోసియేషన్ అధ్యక్షులుగా ఉన్న ఎంపీ కేశినేని శివనాథ్, సానా సతీష్ బాబు మాట్లాడుతూ... మూలపాడు క్రికెట్ స్టేడియాన్ని మరింత అభివృద్ధి చేసేందుకు ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ కృత నిశ్చయంతో ఉందన్నారు. రానున్న కాలంలో స్టేడియాన్ని సెంటర్ ఆఫ్ ఎక్సలెన్సీగా తీర్చిదిద్ది స్టేడియం ను మరింత అభివృద్ధి చేస్తామన్నారు. స్టేడియంలో ఇప్పటికే రెండు మైదానాలు ఉన్నాయని క్రీడాకారుల సౌకర్యార్థం 50 అదనపు గదులను నిర్మాణం చేస్తున్నట్లు వివరించారు.ఈ కార్యక్రమంలో ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ గిరీష్ డోంగ్రే , సీఈవో, సి ఎఫ్ ఓ డి. విజయభాస్కర్, జిఎం గేమ్ డెవలపర్ ఎంఎస్ కుమార్, జిఎం గ్రౌండ్స్ డి శివకుమార్, ఏసీ ఏ ప్రతినిధులు, టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి జంపాల సీతారామయ్య తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా ఉస్తాద్ బాబా గంధ మహోత్సవం





**అనుమసముద్రంపేట మార్చి 4 (వార్తాప్రభ)** ఏఎస్ పేట మండల కేంద్రంలో వెలసిన హజరత్ మీర్జా మహమ్మద్ హుస్సేన్ బేగ్ ఉరఫ్ ఉస్తాద్ బాబా స్వాములవారి 58వ గ్రంథ మహోత్సవం మంగళవారం రాత్రి అంగరంగ వైభవంగా వైభవంగా నిర్వహించారు.గంధ మహోత్సవాన్ని ఉస్తాద్ బాబా గెస్ట్ హౌస్ నుండి మేళతాళాలతో భక్తి కీర్తనలతో బాజా భజంత్రీలతో ఫకీర్ల జరబులతో బాణాసంచా కలుస్తూ ఊరేగింపుగా తీసుకెళ్లి ముందుగా స్థానికంగా ఉన్న పెద్ద దర్గా ఖాజా నాయబ్ రసూల్ స్వాములవారికి గంధ లేపనం చేశారు. అక్కడ నుండి పురాతన దర్గా ఫక్రుద్దీన్ బాబా దర్గాలో గంధ ఎక్కించారు. తదుపరి ఉస్తాద్ బాబా దర్గాకు చేరి సమాధులకు గంద లేపనం చేసి ప్రత్యేక సలాములు పడి దువా చేసి షిజరా చదివారు. అనంతరం భక్తులకు గంధ ప్రసాదాలు పంచిపెట్టారు.గంధం మహోత్సవం అనంతరం ఖవాలి పాట కచేరి నిర్వహించారు.గంధం మహోత్సవం సందర్భంగా భారీ అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.గంధమోత్సవాన్ని తిలకించడానికి ఉస్తాద్ బాబా శిష్యులతోపాటు భారీగా భక్తులు హాజరయ్యారు.గంధ మహోత్సవ కార్యక్రమాలను దర్గా సజ్జాదా నషిన్ అబ్బాస్ అలీ బేగ్ మేనేజ్మెంట్ ఎండి రహమత్ అలీ ల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉస్తాద్ బాబా కుమారులు సాని సజ్జాదా నషిన్ హాఫీజ్, ఇబ్రహీం బేగ్ రహమతుల్లా బేగ్ హబీబుల్లా బేగ్ ఉస్తాద్ బాబా మనవడు జమీర్ బేగ్ జిల్లా టిడిపి సీనియర్ నాయకులు కోడూరు కమలాకర్ రెడ్డి, వైసీపీ మైనార్టీ నాయకులు సమీర్ పాల్గొన్నారు.గంధ మహోత్సవం సందర్భంగా సంగం సిఐ శ్రీనివాసులు రెడ్డి స్థానిక ఎస్ఐ సైదులు ఆదేశాల మేరకు ఏఎస్ ఐ భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు.ఈ గ్రంథ మహోత్సవ కార్యక్రమంలో ఆషిఖానే ఉస్తాద్ బాబా బృందం ఉస్తాద్ బాబా కమిటీ సభ్యులు స్థానిక ముస్లిం యువకులు భారీగా పాల్గొన్నారు.

## సీఈవో స్టెప్ మరియు డిస్టిక్ యూత్ వెల్ఫేర్ ఆఫీసర్ గా డా. కొల్లేటి రమేష్



**విజయవాడ, మార్చి 4 :(వార్తా ప్రభ ప్రతినిధి)**ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ ఆదేశాల మేరకు ఎస్ ఆర్ ఆర్ అండ్ సివిఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో రాజనీతి శాస్త్ర అధ్యాపకులు మరియు ఎన్టీఆర్ జిల్లా ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారిగా పనిచేస్తున్న డాక్టర్ కొల్లేటి రమేష్ జిల్లా సీఈవో స్టెప్ మరియు యూత్ వెల్ఫేర్ ఆఫీసర్ గా నియమించారు. బాధ్యతలు స్వీకరించిన అనంతరం స్టేట్ స్పోర్ట్స్ అథారిటీ ఎండి మరియు యువజన సర్వీసులు శాఖ కమిషనర్ భరణి ఐఎఫ్ఎస్ గారిని కలిసి కృతజ్ఞతలు తెలిపారు. మరియు ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డాక్టర్ జి లక్ష్మీశ ఐఏఎస్ గారిని కలిసి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో సీఈవో మరియు యూత్ వెల్ఫేర్ ఆఫీసు సిబ్బంది, ఎస్ ఆర్ ఆర్ కళాశాల ప్రిన్సిపల్ మరియు అధ్యాపకులు కృతజ్ఞతలు తెలిపారు.కలెక్టర్ గారి ఆదేశాలు ప్రకారం తన వంతు కృషి చేస్తానని డిపార్ట్మెంట్ అభివృద్ధికి కట్టుబడి ఉంటానని తెలిపారు.

## మునిసిపల్ సూపర్ స్ట్రక్చర్ పన్ను దేనికైనా వర్తిస్తుంది- జిల్లా కలెక్టరు



**మచిలీపట్నం మార్చి 4 :(వార్తా ప్రభ ప్రతినిధి)**వచ్చే మే నెల ఒకటో తేదీ నుండి చేపట్టనున్న ఇండ్ల గణన కార్యక్రమాన్ని ఎలాంటి తప్పులు దొరలకుండా సజావుగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ గణన చార్జ్ అధికారులను ఆదేశించారు. బుధవారం జిల్లా కలెక్టర్ కృష్ణా విశ్వవిద్యాలయంలో నిర్వహించిన మొదటి దశ ఇండ్ల జాబితా, ఇండ్ల గణన జిల్లా చార్జ్ స్థాయి అధికారుల శిక్షణా తరగతుల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల మాదిరిగా ఈ ఇండ్ల గణన కార్యక్రమాన్ని కూడా చాలా తీవ్రంగా పరిగణించి శ్రద్ధతో చేయాలన్నారు. ఈ గణన కార్యక్రమంలో సరైన వివరాలు నమోదు చేయడం అందరి బాధ్యత అన్నారు. కొందరు ఇంటి యజమానులు కింది అంతస్తు నిర్మించుకున్న తర్వాత మొదటి అంతస్తు కొత్తగా నిర్మించుకుంటారని వాటికి నంబరు తీసుకోకుండా ఉంటారని చెప్పారు. అలాగే కొన్నిసార్లు అసైన్మెంట్, ప్రభుత్వ భూములకు ఇంటి స్థలాలుగా ఇచ్చి ఉన్న వాటికి నంబరు ఇవ్వవచ్చా లేదా అనే చాలామంది మీమాంసలో కూడా పడతారన్నారు. వాస్తవంగా మున్సిపల్ చట్టం ప్రకారం సూపర్ స్ట్రక్చర్ పన్ను దేనికైనా వేయవచ్చున్నారు. ప్రతి ఇంటి పన్ను చెల్లింపుదారునికి నంబర్ తప్పనిసరిగా ఎన్యుమరేటరు ఇవ్వడం చాలా ముఖ్యమన్నారు.ప్రతి ఒక్కరూ ఇండ్ల జాబితా గణన ఎలా చేయాలో పూర్తిగా అర్థం చేసుకోవాలన్నారు. అప్పుడే వారు ఎన్యూమరేటర్లకు సరైన శిక్షణ ఇవ్వగలుగుతారన్నారు. ఎన్యూమరేటర్లను నియామకంపై త్వరలో స్పష్టత వస్తుందని ఆ తదుపరి వారిని నియమించుకుని వారికి కూడా శిక్షణా తరగతులు నిర్వహించాల్సి ఉంటుందన్నారు.ప్రతి ఎన్యూమరేటరు వారికి ఇచ్చిన ఇండ్ల జాబితా బ్లాక్ లో ఏ ఏ ఇండ్లు ఉన్నాయో సరి చూసుకోవాలన్నారు వారికి ఒక ఎక్సెల్ షీట్ అందజేసి వారి పరిధిలో ఉన్న 700 నుంచి 800 ఇండ్లకు సంబంధించి నంబర్లు జాబితా ఇస్తే త్వరగా పని పూర్తవుతుందన్నారు.అందరితో కలిపి ఒక వాట్సాప్ గ్రూపు ఏర్పాటు చేస్తామని ఎవరికైనా ఏమైనా అనుమానాలు ఉంటే అందులో తెలియజేస్తే వివరణలతో నివృత్తి చేస్తామన్నారు.ఈ శిక్షణ తరగతుల్లో సంయుక్త కలెక్టర్ ఎం నవీన్, డిఆర్ఓ చంద్రశేఖర రావు, మచిలీపట్నం గుడివాడ ఆర్డీవోలు సాంబశివరావు, బాలసుబ్రమణ్యం, కే ఆర్ ఆర్ సి ఎస్ డి సి శ్రీదేవి, జడ్పి సిఈఓ కన్నమనాయుడు, డిపిఓ అరుణ, పలువురు తహసిల్దారులు, మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలు పాల్గొన్నారు.

## సశక్తీకరణకు బలమైన పునాది.. స్వయం ఉపాధి

**- ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోండి - విజయవంతంగా ముందుకెళ్తున్న వారిని స్ఫూర్తిగా తీసుకోండి - జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ**





**ఇబ్రహీంపట్నం, మార్చి 04 (వార్తా ప్రభ ప్రతినిధి):** మహిళల సశక్తీకరణకు స్వయం ఉపాధి బలమైన పునాదిగా నిలుస్తుందని.. మహిళలు ఆర్థికంగా స్వావలంబన సాధించినప్పుడే కుటుంబం, సమాజం, దేశం అభివృద్ధి దిశగా ముందడుగు వేస్తుందని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు. బుధవారం కలెక్టర్ లక్ష్మీశ.. ఇబ్రహీంపట్నం మండలం గుంటుపల్లిలోని రైజ్ కేంద్రాన్ని సందర్శించారు. ఈ కేంద్రంలో మహిళలకు నిర్వహిస్తున్న చేతితో కళాత్మక వస్తువుల తయారీతో పాటు ఇంగ్లిష్ కమ్యూనికేషన్ స్కిల్స్ శిక్షణ కార్యక్రమాలను పరిశీలించారు. అనంతరం కిలేశపురంలో పి.ఉమ అనే మహిళ నిర్వహిస్తున్న ఎద్దు గానుగ యూనిట్ ను సందర్శించారు. పీఎం ఫార్మలైజేషన్ ఆఫ్ మైక్రో ఫుడ్ ప్రాసెసింగ్ స్కీమ్ (పీఎంఎఫ్ఎంఈ) పథకం చేయూతతో ఇప్పటికే ఒక యూనిట్ను ప్రారంభించగా మరో యూనిట్ ప్రారంభానికి సిద్ధమవుతున్నట్లు లబ్ధిదారు ఉమ.. కలెక్టర్ లక్ష్మీశకు వివరించారు. ఆరోగ్యకర జీవనశైలిపై ప్రజల్లో అవగాహన పెరిగిన నేపథ్యంలో ఈ యూనిట్ విజయవంతంగా నడుస్తోందని తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న రుణ సౌకర్యాలు, రాయితీలు, శిక్షణా కార్యక్రమాలను మహిళలు సద్వినియోగం చేసుకొని స్వయం ఉపాధి దిశగా ముందడుగు వేయాలని సూచించారు. ఇప్పటికే విజయవంతంగా వ్యాపారాలు నిర్వహిస్తున్న మహిళలను ఆదర్శంగా తీసుకొని మరింత మంది వ్యాపారవేత్తలుగా ఎదిగేందుకు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లోని స్వయం సహాయక బృందాల ద్వారా అనేక మంది మహిళలు విజయవంతంగా వ్యాపార రంగంలో అడుగుపెట్టి ఆదర్శంగా నిలుస్తున్నారని కలెక్టర్ లక్ష్మీశ పేర్కొన్నారు.కలెక్టర్ వెంట డీఆర్డీఏ పీడీ ఏఎన్వీ నాంచారరావు, డీపీవో పి.లావణ్య కుమారి, ఎంపీడీవో డి.శకుంతల, ఇబ్రహీంపట్నం బ్లాక్ కోఆర్డినేటర్ శ్రీనివాసరావు తదితరులు ఉన్నారు.

## స్వర్ణ పంచాయతీ పోర్టల్ తనిఖీ



**ఇబ్రహీంపట్నం, మార్చి 4 (వార్తా ప్రభ ప్రతినిధి):** మండల పరిధిలోని గుంటుపల్లి గ్రామంలో ఇంటి పన్నులు, నీటి పన్నుల వసూళ్లు, స్వర్ణ పంచాయతీ పోర్టల్ ను పంచాయతీ రాజ్ శాఖ కమిషనర్ ఎం.కృష్ణ తేజ బుధవారం తనిఖీ చేశారు. కార్యక్రమంలో డీపీవో లావణ్య, ఎంపీడీవో శకుంతల, డిప్యూటీ ఎంపీడీవో మనోజ్, పంచాయతీ కార్యదర్శి కరుణ, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ఉత్సాహంగా విద్యుత్ ఉద్యోగుల క్రీడా పోటీలు



**విశాఖపట్నం, మార్చి 04 (వార్తా ప్రభ ప్రతినిధి)::** ఎపిఇపిడిసిఎల్ ఆధ్వర్యంలో విద్యుత్ ఉద్యోగుల క్రీడాపోటీలను సంస్థ సిఎండి డాక్టర్ పృథ్వీతేజ్ ఇమ్మడి మంగళవారం ప్రారంభించారు. రైల్వే గ్రౌండ్స్‌లో రెండు రోజుల పాటు నిర్వహిస్తున్న విశాఖపట్నం సర్కిల్ ఇంటర్ డివిజన్ స్పోర్ట్స్ మీట్‌ను బెలూన్లు, పావురాలను ఎగురవేసి ప్రారంభించారు.ఈ పోటీల్లో జిల్లా వ్యాప్తంగా అన్ని డివిజన్ల నుంచి 300 మంది విద్యుత్ ఉద్యోగులు, క్రీడాకారులు పాల్గొంటున్నారు. పురుషుల విభాగంలో కబడ్డీ, క్రికెట్, వాలీబాల్, షటిల్ బ్యాడ్మింటన్, టేబుల్ టెన్నిస్, చెస్, క్యారమ్స్ పోటీలు జరుగుతుండగా, మహిళల విభాగంలో టగ్ ఆఫ్ వార్, షటిల్, టేబుల్ టెన్నిస్, చెస్, క్యారమ్స్, మ్యూజికల్ చైర్, లెమన్ అండ్ స్పూన్ వంటి క్రీడలు నిర్వహిస్తున్నారు. హోలీ పర్వదినాన్ని పురస్క రించుకుని పోటీలు ఉత్సాహభరిత వాతావరణంలో ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా సిఎండి పృథ్వీతేజ్ మాట్లాడుతూ ఉద్యోగులకు క్రీడలు ఎంతగానో అవసరమని, తరచూ క్రీడల్లో పాల్గొంటే విధుల్లో మరింత ఉత్సాహం, చురుకుదనం పెరుగుతుందన్నారు. ఉద్యోగ బాధ్యతలతో పాటు ఆరోగ్యాన్ని కాపాడుకోవడం కూడా అత్యంత ముఖ్యమన్నారు. క్రీడల ద్వారా పట్టుదల, క్రమశిక్షణ, పోటీతత్వం వంటి లక్షణాలు అలవడతాయన్నారు. అనంతరం షటిల్ బ్యాడ్మింటన్‌లో పాల్గొని క్రీడాకారులను ఉత్సాహపరిచారు. సంస్థ ఆపరేషన్స్ డైరెక్టర్ టివి. సూర్యప్రకాష్ మాట్లాడుతూ నిరంతరం విధుల్లో నిమగమై ఉండే ఉద్యోగులకు మానసిక, శారీరక ఉల్లాసం కోసం క్రీడలు ఎంతో దోహదం చేస్తాయన్నారు.

## శ్రీసిటీలో జాతీయ భద్రతా వారోత్సవాల ముగింపు వేడుక



**తిరుపతి :మార్చి 4 :(వార్తా ప్రభ ప్రతినిధి)**పారిశ్రామిక కార్మికుల భద్రతా ఆవశ్యకతను గుర్తిస్తూ, బుధవారం శ్రీసిటీలో 55 వ భద్రతా వారోత్సవాల ముగింపు వేడుకలను జరుపుకున్నారు. ఇందులో శ్రీసిటీ ఉద్యోగులు, పరిశ్రమల సిబ్బందితో పాటు సమీప పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు.శ్రీసిటీ ప్రెసిడెంట్ (ఆపరేషన్స్) సతీష్ కామత్ భద్రతా జెండాను ఎగురవేసి భద్రతా ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా ఆయన ప్రసంగిస్తూ ఉద్యోగులు, కార్మికులు, సామాన్య ప్రజలకు భద్రత, ఆరోగ్యం, పర్యావరణంపై అవగాహన కల్పించడమే జాతీయ భద్రతా వారోత్సవాల ముఖ్య ఉద్దేశ్యమన్నారు. తగు జాగ్రత్తలతో అన్ని స్థాయిలలో భద్రతను ఖచ్చితంగా పాటించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. సుస్థిర అభివృద్ధి సాధనలో భద్రతకు మొదటి స్థానం దక్కుతుందన్న ఆయన, కార్మికులు తప్పనిసరిగా వ్యక్తిగత రక్షణ పరికరాలు ధరించడంతో పాటు నిర్దేశిత భద్రతా ప్రమాణాలను అమలు చేయాలని సూచించారు.శ్రీసిటీ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ రవీంద్ర సన్నారెడ్డి తన సందేశంలో, శ్రీసిటీలో భద్రతా ప్రమాణాలను మరింత మెరుగుపరచడానికి అందరూ కలిసికట్టుగా బాధ్యత వహించాలని పిలుపునిచ్చారు. ఉద్యోగులు, పరిశ్రమలు, సమాజంలోని ప్రతి వర్గం కలిసి పనిచేస్తేనే సురక్షితమైన వాతావరణాన్ని సృష్టించగలమని అన్నారు. శ్రీసిటీలో భద్రతకు పెద్దపీట వేస్తూ, అన్ని వర్గాల భాగస్వాములకు సురక్షితమైన, ఆరోగ్యకరమైన మరియు ఉత్పాదక వాతావరణాన్ని కల్పించేందుకు కట్టుబడి ఉన్నామని ఆయన పేర్కొన్నారు. శ్రీసిటీ సెక్యూరిటీ ఛ విజిలెన్స్ అసిస్టెంట్ జనరల్ మేనేజర్ వై.రమేష్ రోడ్డు భద్రత గురించి పలు సూచనలు చేశారు. వారోత్సవాలలో భాగంగా నిర్వహించిన వివిధ పోటీల విజేతలకు బహుమతులు అందచేశారు.

# పోక్సో కేసులో న్యాయ మూర్తి సంచలన తీర్పు

- నిందితుడికి 20 ఏళ్ల కఠిన కారాగార శిక్ష
- కామాంధుడికి బుద్ధి చెప్పిన మెడ్చల్ ప్రత్యేక కోర్టు
- రూ. 5 లక్షల పరిహారం.
- ఇప్పటికే మరో కేసులో జీవిత ఖైదు అనుభవిస్తున్న నిందితుడు షేక్ నసీర్.
- బాధితురాలికి న్యాయం చేసిన దుండిగల్ పోలీసులు మరియు ప్రాసిక్యూషన్.

**దుండిగల్, మార్చి 4, (వార్తాప్రభ)** : బాలికపై అఘాయిత్యానికి పాల్పడిన కామాంధుడికి న్యాయస్థానం కఠిన శిక్ష విధించింది. దుండిగల్ పోలీస్ స్టేషన్ పరిధిలో 2021లో నమోదైన పోక్సో కేసులో నిందితుడు షేక్ నసీర్ అహ్మద్ (35) కు 20 ఏళ్ల కఠిన కారాగార శిక్ష విధిస్తూ గౌరవ మేడ్చల్ ప్రత్యేక పోక్సో కోర్టు న్యాయమూర్తి శ్రీ కె. వెంకటేశ్ మంగళవారం చారిత్రాత్మక తీర్పు వెలువరించారు. వికారాబాద్ జిల్లాకు చెందిన షేక్ నసీర్, గగిలాపూర్‌లో కూలీ పనులు చేస్తూ ఒక బాలికను కిడ్నాప్ చేసి, బంధించి, అఘాయిత్యానికి పాల్పడ్డాడు. దీనిపై అప్పట్లో దుండిగల్ పోలీసులు కేసు నమోదు చేశారు. పోక్సో చట్టం మరియు ఐపీసీ 376 సెక్షన్ల కింద 20 ఏళ్ల కఠిన శిక్షతో పాటు, వివిధ సెక్షన్ల కింద మొత్తం 9 ఏళ్ల అదనపు శిక్షలు, జరిమానా విధించారు. బాధితురాలికి రూ. 5,00,000 పరిహారం మంజూరు చేస్తూ కోర్టు ఆదేశించింది.

**పోలీసుల పకడ్బందీ దర్యాప్తు:** ఈ కేసులో అప్పటి దర్యాప్తు అధికారి (ప్రస్తుతం జిన్నారం సీఐ) పి. రమణ రెడ్డి పకడ్బందీగా సాక్ష్యాధారాలను సేకరించారు. స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ జి. ప్రభాకర్ రెడ్డి కోర్టులో సమర్థవంతంగా వాదనలు వినిపించారు. నిందితుడికి శిక్ష పడటంలో కీలక పాత్ర పోషించిన దుండిగల్ ఎస్‌హెచ్‌ఓ పి. సతీష్ మరియు సిబ్బందిని ఉన్నతాధికారులు అభినందించారు. కాగా, నిందితుడు నసీర్ ఇప్పటికే వికారాబాద్ జిల్లా యాలాల్ పి.ఎస్ పరిధిలోని ఒక హత్యాయత్నం కేసులో 2024 నుంచి చర్లపల్లి జైలులో జీవిత ఖైదు అనుభవిస్తుండటం గమనార్హం.

# సింగరేణి కార్మికుల ఆత్మఘోష!!

- మసిబారుతున్న కార్మిక బతుకులు
- ఉత్పత్తి లక్ష్యమా? కార్మికుడి ప్రాణమా?
- సైకాలజిస్టులు ఏరీ? కాగితాలకే పరిమితమైన కౌన్సెలింగ్
- సామాజిక బాధ్యత ప్రచారానికేనా?
- ఆత్మహత్యల అంచున కరీంనగర్, ఖమ్మం బొగ్గు గనులు
- కనిపించని కమిట్మెంట్.. కరువైన భరోసా



**పెద్దపల్లి/ గోదావరిఖని: మార్చి 4 (వార్తాప్రభ ప్రతినిధి)**లాభాల బాటలో పయనిస్తూ దేశానికి వెలుగులు పంచుతున్న సింగరేణి సంస్థలో కార్మికుల ఆత్మహత్యలు కలవరపెడుతున్నాయి, కేవలం బొగ్గు ఉత్పత్తి, ఉత్పాదకత లక్ష్యంగా పనిచేస్తున్న యాజమాన్యం కార్మికుల మానసిక ఒత్తిడిని గుర్తించడంలో విఫలమవుతోందనే విమర్శలు వ్యూహాత్మకంగా పెరుగుతున్నాయి. ఆత్మహత్యల అంచున కరీంనగర్, ఖమ్మం బొగ్గు గనులు ఆత్మఘోష పెడుతున్నాయి. క్షేత్రస్థాయిలో కార్మికులకు కౌన్సెలింగ్ ఇచ్చే సైకాలజిస్టులు ఎక్కడ ఉన్నారో తెలియని పరిస్థితి నెలకొంది, సోషల్ రెస్పాన్సిబిలిటీ అవేర్నెస్ ప్రోగ్రామ్స్ కేవలం కాగితాలకే పరిమితం కాకుండా కార్మికుల గడప వరకు చేరాల్సిన అవసరం ఎంతైనా ఉంది. పని ఒత్తిడి, కుటుంబ సమస్యలు, ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతూ ప్రాణాలు తీసుకుంటున్న కార్మికుల పట్ల కంపెనీ సామాజిక బాధ్యత వహించాలని, ఆత్మహత్యల నివారణకు ప్రత్యేక సెల్‌ను ఏర్పాటు చేయాలని కార్మిక సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. ఇంటి దిక్కును కోల్పోయిన కుటుంబాలకు కేవలం ఆర్థిక సాయం అందిస్తే సరిపోదని, వారి భవిష్యత్తుకు భరోసా ఇచ్చేలా కారుణ్య నియామకాలు, విద్యా, వైద్య సదుపాయాల్లో ప్రాధాన్యత కల్పించాల్సిన బాధ్యత సంస్థపై ఉంది. నిరంతరం భూగర్భ గనుల్లో ప్రాణాలకు తెగించి పనిచేసే కార్మికులను కాపాడుకోవడంలో యాజమాన్యానికి ఉండాల్సిన కమిట్మెంట్ కేవలం రికార్డుల్లోనే కాకుండా ఆచరణలో కనిపించాలని, యంత్రాల నిర్వహణపై చూపే శ్రద్ధ మనుషుల ప్రాణాలపై కూడా చూపాలని కార్మికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఉత్పత్తి లక్ష్యాల వేటలో కార్మికుడిని కేవలం ఒక సంఖ్యగా చూడకుండా, ఒక నిండు ప్రాణంగా గుర్తించి వారికి మానసిక ధైర్యాన్ని అందించే కార్యక్రమాలు చేపట్టినప్పుడే సింగరేణి అసలైన ప్రగతి సాధ్యమవుతుంది అని మేధావుల వాదన.

# జనసేన సభ్యత్వ నమోదు వేగవంతం చేయాలి, కైకలూరు ముందంజలో నిలవాలి.

పి గన్నవరం ఎమ్మెల్యే జనసేన జిల్లా ఇన్చార్జి గిడ్డి సత్యనారాయణ.





**కైకలూరు ఫిబ్రవరి 4 (వార్తా ప్రభ)**కైకలూరు నియోజకవర్గంలో జనసేన పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని మరింత వేగవంతం చేసి ఏలూరు జిల్లాలో అగ్రస్థానాన్ని సాధించాలని పి. గన్నవరం ఎమ్మెల్యే, ఏలూరు జిల్లా జనసేన పార్టీ ఇంచార్జ్ గిడ్డి సత్యనారాయణ పిలుపునిచ్చారు.కైకలూరులోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, పార్టీ సిద్ధాంతాలను గ్రామ స్థాయిలో బలోపేతం చేయాలని నాయకులు, కార్యకర్తలకు సూచించారు. జనసేన పార్టీ అధ్యక్షులు, మంత్రి పవన్ కళ్యాణ్ ఆశయాలను ప్రజల్లో విస్తృతంగా ప్రచారం చేసి ప్రతి కార్యకర్త కనీసం మరికొందరిని సభ్యులుగా చేర్చే బాధ్యత తీసుకోవాలని కోరారు. "జనసేన సభ్యత్వం కేవలం నమోదు కాదు… అది కార్యకర్తకు భరోసా, బాధ్యత" అని ఆయన స్పష్టం చేశారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని నాయకులు, కార్యకర్తలు ఐక్యంగా పనిచేసి పార్టీ ప్రతిష్టను పెంచాలని సూచించారు.జిల్లా ఇంచార్జ్‌గా ప్రతి నియోజకవర్గం సభ్యత్వ నమోదు పురోగతిని సమీక్షిస్తున్నానని, కైకలూరు నియోజకవర్గం జిల్లాలో మొదటి స్థానంలో నిలవాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ జయమంగళ వెంకటరమణ, జనసేన నాయకులు కొల్లు బాబి, కార్మిక సంక్షేమ బోర్డు డైరెక్టర్ నల్లగోపుల వెంకట చలపతి, ముదినేపల్లి జనసేన నాయకుడు ఏఎన్ బాబు, జనసేన వీరమహిళ తోట లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# కుత్బుల్లాపూర్ బిఆర్ఎస్‌కు భారీ షాక్

- కాంగ్రెస్‌లో చేరిన మత్స్యశాఖ జిల్లా చైర్మన్ మన్నే రాజు!
- సీఎం రేవంత్ రెడ్డి అభివృద్ధి పథకాలకు ఆకర్షితులై నిర్ణయం.
- కొలన్ హన్మంత్ రెడ్డి, మహేష్ కుమార్ గౌడ్ సమక్షంలో పార్టీ కండువా.
- జిల్లా రాజకీయాల్లో మారుతున్న సమీకరణలు..
- కాంగ్రెస్‌లోకి వలసల జోరు.







**కుత్బుల్లాపూర్, మార్చి 4, (వార్తాప్రభ)** :కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో బిఆర్ఎస్ పార్టీకి గట్టి ఎదురుదెబ్బ తగిలింది. ఆ పార్టీ సీనియర్ నాయకుడు, మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా మత్స్యశాఖ కో-ఆపరేటివ్ చైర్మన్ మన్నే రాజు బిఆర్ఎస్‌కు రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరారు. బుధవారం జరిగిన ఒక ప్రత్యేక కార్యక్రమంలో ఆయన కాంగ్రెస్ తీర్థం పుచ్చుకోవడం నియోజకవర్గ రాజకీయాల్లో హాట్ టాపిక్ గా మారింది.

**అభివృద్ధికి ఆకర్షితులై..**తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి చేపడుతున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాల పట్ల ఆకర్షితులై తాను కాంగ్రెస్‌లో చేరుతున్నట్లు మన్నే రాజు ప్రకటించారు. నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి, టీపీసీసీ మాజీ ప్రధాన కార్యదర్శి నర్సారెడ్డి భూపతిరెడ్డి ఆధ్వర్యంలో ఈ చేరిక జరిగింది.

**పార్టీ అగ్రనేతల సమక్షంలో ఆహ్వానం** టీపీసీసీ అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్, డీసీసీ అధ్యక్షులు తోటకూర వజ్రేశ్ యాదవ్ సమక్షంలో మన్నే రాజుకు పార్టీ కండువా వేసి ఘనంగా ఆహ్వానించారు. ఈ చేరికతో కుత్బుల్లాపూర్‌లో కాంగ్రెస్ శ్రేణుల్లో కొత్త ఉత్సాహం నెలకొంది. రాబోయే రోజుల్లో మరిన్ని చేరికలు ఉంటాయని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ బొంగునూరి శ్రీనివాస్ రెడ్డి, కే.ఎం. గౌరీష్, లక్ష్మ రెడ్డి, రషీద్, సీనియర్ నాయకులు బట్టపాల కృష్ణ, సిద్ధనోల సంజీవరెడ్డి, మైసిగారి శ్రీనివాస్, బైరీ ప్రశాంత్ గౌడ్, ఆలేటి శ్రీనివాస్ రావు, ముత్యం రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ తిరుపతమ్మ అమ్మ వారికి మాదిగల తొలి బోనంకి హాజరైన మందకృష్ణ




**పెనుగంచిప్రోలు, మార్చి 4( వార్త ప్రభ )** శ్రీ తిరుపతమ్మ అమ్మవారి చిన్న తిరునాళ్ల మహోత్సవాలలో భాగంగా కొన్ని దశాబ్దాలుగా చింతయ్య మాదిగ వారసత్వాన అమ్మవారికి తొలి బోనం మాదిగలే సమర్పించడం ఆనవాయితీగా వస్తుంది.అందులో భాగంగా బుధవారం సాయంత్రం పెనుగంచిప్రోలు లో జరిగిన మాదిగల తొలి బోనం కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ పాల్గొని అమ్మవారికి తన తలపై తొలి బోనం ఎత్తుకొన్నారు. గ్రామ సర్పంచ్ వేల్పుల పద్మ రవికుమార్ దంపతులు, ఉత్సవ కమిటీ సభ్యురాలు ముళ్లపాటి జ్యోషణ ప్రియాంక, ప్రవీణ్ దంపతులు అందరితో ప్రదర్శన గా వచ్చి అమ్మ వారికి బోనం సమర్పించారు.ఈ చారిత్రక సనాతన సాంప్రదాయ కార్యక్రమాన్ని ఎం.ఆర్.పి.ఎస్. అనుబంధ సంఘాల నాయకులు,కార్యకర్తలు, మాదిగ కుల పెద్దల కమిటీ సభ్యులు కోట రాజా, పరగటి మధుమురళి, చాట్ల, రమేష్, ముళ్లపాటి,,లక్షణ, కోట ప్రసాద్, మాదిగ కుల పెద్దలు, గ్రామ ప్రజలు,భక్తులు,రాజకీయాలకు అతీతంగా పాల్గొని విజయవంతం చేశారు..

# మనిషి వెంట్రుకలతో ఎరువు తయారీ




ఉత్తర్‌ప్రదేశ్‌లోని గోరఖ్‌పుర్‌కు చెందిన హృతిక్ మనిషి వెంట్రుకలతో ఎరువు తయారు చేయొచ్చని రుజువు చేశారు. పంజాబ్ యూనివర్సిటీలో ఆయన ఈ మేరకు పరిశోధనలు చేశారు. హెయిర్ సెలూన్ల నుంచి వెంట్రుకలను సేకరించి, వాటికి ఎంజైమ్‌లను జోడించి ఎరువును తయారుచేసినట్లు తెలిపారు. వెంట్రుకల్లో నత్రజని, ప్రొటీన్, అమైనో ఆమ్లాలు పుష్కలంగా ఉంటాయని, ఈ ఎరువు మొక్కల ఎదుగుదలకు తోడ్పడుతుందన్నారు. యూరియాకు ప్రత్యామ్నాయంగా దీన్ని ఉపయోగించవచ్చని చెప్పారు. 2018లో యూనివర్సిటీలో ఘనవ్యర్థాల నిర్వహణ ప్రాజెక్టు సమయంలో తనకు ఈ ఆలోచన వచ్చినట్లు వెల్లడించారు. ఈ స్టార్టప్‌నకు ఐఐటీ కాన్పుర్ రూ.20 లక్షల నిధులను సమకూర్చింది.

# ఇఫ్తార్ మాదిరిగా హిందువులకు ప్రత్యేక కార్యక్రమాలేవి రాజాసింగ్



హైదరాబాద్ : హిందు పండుగలు, ముస్లింల పండుగల మధ్య తెలంగాణ ప్రభుత్వం తేడాలు ఎందుకు చూపిస్తోందని గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ (మీరూ ఖుయి నాఅఅస్రప్త) ప్రశ్నించారు. ఈ మేరకు ఆయన ఓ ప్రకటన విడుదల చేశారు. ముస్లింలకు ఇఫ్తార్ ఇచ్చినట్లుగానే హిందువుల కోసం ప్రత్యేక వేడుకలు చేసేలా కాంగ్రెస్ సర్కార్ ప్రకటన చేసేలా చూడాలని కోరారు. రంజాన్ కోసం ఇఫ్తార్ మాదిరిగా హిందువుల కోసం నవరాత్రి వేడుకలకు ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని డిమాండ్ చేశారు. ముస్లింల ఓట్ల కోసం ఇఫ్తార్ వేడుకలను చేసే నేతలకు హిందువుల ఓట్లు అవసరం లేదా అని ప్రశ్నించారు. ముస్లింల ఓట్ల గురించి టోపీ పెట్టుకొనే రాజకీయ పార్టీలకు హిందువులు బుద్ధి చెప్పాలని ఎమ్మెల్యే రాజాసింగ్ సూచించారు.

# మహిళల ఆత్మరక్షణకు సీఐల ఆధ్వర్యంలో శిక్షణ



**తాడిపత్రి పశ్చిమ మార్చి 4 :(వార్తా ప్రభ ప్రతినిధి** అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా, తాడిపత్రిలో అయ్యాన్ టెక్వాండో అకాడమీ ఆధ్వర్యంలో మహిళలకు ఆత్మరక్షణ శిక్షణ కార్యక్రమం నిర్వహించబడింది. టౌన్ సీఐ ఆరోహణ రావు, రూరల్ సీఐ శివ గంగాధర్ రెడ్డిల పర్యవేక్షణలో శ్రీవాణి స్కూల్, చర్చి స్కూల్ లో ఈ శిక్షణ జరిగింది. చిన్నారి బాలికల నుండి గృహిణుల వరకు, మహిళా పోలీసుల వరకు ప్రతి ఒక్కరికీ భయాన్ని నియంత్రించడం, అత్యవసర సమయాల్లో సురక్షితంగా తప్పించుకోవడం వంటి ప్రాక్టికల్ శిక్షణ అందించారు. ఈ కార్యక్రమం మహిళల భద్రతపై అవగాహన కల్పించింది.

# జర్నలిస్టుల పట్ల తమ ప్రభుత్వానికి సానుకూలతే ఉంది

రాష్ట్ర సమాచార శాఖ మంత్రి కే పార్థ సారధి











**విజయవాడ పశ్చిమ మార్చి 4 :(వార్తా ప్రభ ప్రతినిధి)**వివిధ సందర్భాల్లో జిల్లాల్లో జర్నలిస్టు సంఘాల నాయకులు తమ దృష్టికి తెచ్చిన సమస్యలను చర్చిస్తుంటామని.. ముఖ్యమంత్రి దృష్టికి కూడా తీసుకెళ్తుంటామని రాష్ట్ర సమాచార శాఖ మంత్రి కే పార్థసారథి పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (ఏపీడబ్ల్యూజేఎఫ్), ఆంధ్రప్రదేశ్ బ్రాడ్ కాస్ట్ జర్నలిస్ట్స్ అసోసియేషన్ (ఏపీబీజేఏ) సంయుక్త ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన "చలో విజయవాడ" కార్యక్రమంలో మంత్రి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల నుంచీ చాలా పెద్ద సంఖ్యలో హాజరైన జర్నలిస్టులు మహాత్మాగాంధీ రోడ్డు రాఘవయ్య పార్క్ సెంటర్ నుండి తుమ్మలపల్లి కళాక్షేత్రం వరకు భారీ ర్యాలీ జరిగింది. అనంతరం తుమ్మలపల్లి కళాక్షేత్రంలో "ఫెడరేషన్" రాష్ట్ర అధ్యక్షుడు ఎస్.వెంకట్రావు అధ్యక్షతన సభ జరిగింది. రాష్ట్ర నాయకులు తెలిపిన ఆయా సమస్యలపై మంత్రి స్పందిస్తూ సమస్యల పరిష్కారానికి యధాశక్తి కృషి చేస్తానని పేర్కొన్నారు. జర్నలిస్టుల ముఖ్య సమస్యలన్నింటినీ సీఎంతో చర్చించి పరిష్కరించే ప్రయత్నం చేస్తామన్నారు. "జర్నలిస్టులను విస్మరించం.. నిర్లక్ష్యం చేయం" అని తెలిపారు. జర్నలిస్టుల ఆరోగ్య బీమా పథకంలో అంతరం లేకుండా నిరవధికంగా కొనసాగేలా చూస్తానన్నారు. ఏడాదికి రెండుసార్లైనా జర్నలిస్టులకు ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించాలన్న విజ్ఞప్తిని ప్రస్తావిస్తూ ఐఎంఏ, పెద్ద ఆసుపత్రుల యాజమాన్యాలతో చర్చించి జర్నలిస్టులకు లబ్ధి కలిగేలా చూస్తామన్నారు. జర్నలిస్టుల సంక్షేమ నిధిని పెంచి ఫలాలు అందేలా.. కార్యాచరణ ఆలోచిస్తామని మంత్రి పార్థసారథి పేర్కొన్నారు. ఈ పథకానికి తాను వ్యక్తిగతంగా ఐదు లక్షల రూపాయలు అందజేస్తానన్నారు. జర్నలిస్టులకు ఇళ్లు.. ఇంటి స్థలాల అభ్యర్థనను ప్రస్తావిస్తూ ఈ వరకే ఉన్న పథకంలో జర్నలిస్టుల్ని కలిపే విషయం సానుకూలంగా పరిశీలిస్తామన్నారు. జర్నలిస్టులపై దాడుల్ని ఖండించి తీరతామన్నారు. జర్నలిస్టుల పిల్లలకు విద్యాసంస్థల్లో ఉచితంగా అసెంబ్లీలో ప్రతిపక్షం లేకున్నా.. మీడియాలో వస్తున్న వివిధ సమస్యలను ప్రభుత్వం చర్చిస్తుంటుందని మంత్రి తెలిపారు. సోషల్ మీడియా, యూట్యూబ్ లలో తరచూ ఫేక్ న్యూస్ వస్తున్నందున మిగతా జర్నలిస్టుల మీద కూడా కొంత విముఖత లేకపోలేదన్నారు. అబద్ధాల.. తప్పుడు వార్తల విషయంలో ఉపేక్షించబోమని స్పష్టంచేశారు. దేశంలో అన్ని రాష్ట్ర ప్రభుత్వాల కంటే ప్రజల సంక్షేమానికి ఎక్కువ మొత్తంలో కేటాయిస్తోంది ఆంధ్రప్రదేశేనని ఆయన చెప్పారు. "ఫెడరేషన్" ప్రధాన కార్యదర్శి జి.ఆంజనేయులు మాట్లాడుతూ "సేవ్ జర్నలిజం.. ప్రొటెక్ట్ జర్నలిస్ట్స్" అని జర్నలిస్టుల జాతీయ సంఘం పేర్కొన్న అంశాన్ని తొలుత ప్రస్తావించారు. తమ సంఘంలో 7 వేల మందికి పైగా సభ్యులున్నారంటూ వారు ఎదుర్కొంటున్న అనేక సమస్యలను వివరించారు. జర్నలిజం వృత్తి పెద్ద ప్రమాదంలో పడింది. జర్నలిస్టులకున్న కొద్దిపాటి చట్టాలను కూడా కేంద్రం రద్దు చేసింది. మాకు ఏ సదుపాయాలున్నాయో తెలియదు. జర్నలిస్టుల పరిస్థితులు అన్నింటినీ అధ్యయనం చేసేందుకు మీడియా కమిషన్ ఏర్పాటు చేయాల్సిన ఆవశ్యకత ఎంతో ఉంది అని ఆంజనేయులు పేర్కొన్నారు. కొన్ని వార్తలు విషయంలో అప్పుడప్పుడు రాజకీయ నాయకులు మరికొన్ని సంఘ వ్యతిరేక శక్తుల నుండి దాడులు ఎదుర్కొన్న సందర్భాలు గతంలో ఉంటే ఇప్పుడు అధికారుల నుండే జర్నలిస్టులపై దాడులు జరుగుతున్నాయి. కేసులు పెడుతున్నారు. నోటీసులు ఇస్తున్నారు అని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. చనిపోయిన జర్నలిస్టుల కుటుంబాలకు నెలకు రూ. 3 వేల చొప్పున మూడు సంవత్సరాల పాటు పరిహారం అందించే పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం కొనసాగించాలని విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలో కనీసం ఒక్క వృద్ధాశ్రమాన్ని జర్నలిస్టుల కోసం కేటాయించాలని ఆంజనేయులు అభ్యర్థించారు.దేశంలో 18 రాష్ట్రాల్లో పెన్షన్ ఇస్తున్నారు. రాష్ట్రంలో మొత్తం వెయ్యి.. 1200 మించి రిటైర్డ్ జర్నలిస్ట్స్ ఉండరు. నెలకు కొంత మొత్తం పెన్షన్ గా ఇస్తే అదో సామాజిక భద్రతగా ఉంటుంది. మన రాష్ట్రంలో కూడా పెన్షన్ అమలు చేయాలని కోరుతున్నామని వెంకటరావు తన అధ్యక్షోపన్యాసంలో పేర్కొన్నారు. చాలాకాలంగా జర్నలిస్టుల సమస్యలు పెండింగ్ లో ఉన్నాయి. అందరి సమస్యలూ జర్నలిస్టులు వెలికితెస్తారు... మరి వారి సమస్యలను పట్టించుకునే పరిస్థితి లేదు అని ఆవేదన వ్యక్తంచేశారు. జర్నలిస్టుల పరిస్థితి మరీ అధ్వానంగా ఉంది. వాటి పరిష్కారం కోసం పలుమార్లు మంత్రికి, అధికారులకు వినతిపత్రాలు ఇచ్చాం. ఇప్పటికీ అపరిష్కృతంగానే ఉన్నాయని పేర్కొన్నారు. తొలుత "ఫెడరేషన్" ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి ఎం.బి.నాథన్ స్వాగతం పలుకుతూ రాష్ట్రవ్యాప్తంగా జర్నలిస్టులు ప్రధానంగా 14 సమస్యలు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు.ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షుడు కలిమిశ్రీ నాయకులను వేదికపైకి ఆహ్వానించారు. "ఫెడరేషన్", ఏపీ బీజేఏ, ఎన్ఏజే నాయకులు కొండయ్య, అమరయ్య, ఎం. శ్రీనివాసరావు, మంజరి, శాంతిశ్రీ, శీనుబాబు.. ఇంకా ఆ సంఘాల జిల్లాల అధ్యక్ష, కార్యదర్శులు వేదికను అలంకరించారు. మంత్రికి ఆయా సమస్యలను వివరిస్తూ ఆ సంఘాల రాష్ట్ర నాయకులు వినతిపత్రం అందించారు. తొలుత "కళారత్న" నాట్యగురు భాగవతుల సౌమ్య శిష్యులు ప్రదర్శించిన నృత్యాలు ఆహూతుల్ని విశేషంగా అలరించాయి. సౌమ్యను మంత్రి ద్వారా సన్మానించారు. నర్తకీమణులకు సర్టిఫికెట్లు అందించారు. ప్రజానాట్యమండలి గాయకులు అనిల్, కవి, అప్పన్న పాడిన అభ్యుదయ గీతాలు అలరించాయి.

**అద్భుత ప్రదర్శన** రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల నుండి ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్, ఆంధ్రప్రదేశ్ బ్రాడ్ కాస్ట్ జర్నలిస్ట్స్ అసోసియేషన్ నుండి పెద్ద సంఖ్యలో "ఛలో విజయవాడ" కార్యక్రమానికి విచ్చేశారు. కొన్ని జిల్లాల నుండి వేకువజామునే నగరానికి చేరుకున్నారు. బస్సులు, రైళ్లు, కార్లు తదితర మార్గాల ద్వారా ర్యాలీకి పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. 11 గంటలకు ర్యాలీ ప్రారంభమవుతుందని నిర్వాహకులు ప్రకటించినా పది గంటలకే చేరుకోనారంభించారు.11:30 గంటల వరకు ఆయా జిల్లాల నుండి జర్నలిస్టులు వస్తూనే ఉన్నారు. జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు కేటాయించాలి.. మీడియా కమిషన్ ఏర్పాటు చేయాలి.. పెన్షన్ సదుపాయం కల్పించాలి.. మీడియా అకాడమీకి గవర్నింగ్ కౌన్సిల్ ఏర్పాటు చేయాలి.. జర్నలిస్టులకు వృద్ధాశ్రమం ఏర్పాటు చేయాలి.. జర్నలిస్టుల ఐక్యత వర్ధిల్లాలి తదితర నినాదాలతో మహాత్మా గాంధీ రోడ్డు మారుమోగింది. పోలీసులు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేసినప్పటికీ రద్దీని అదుపుచేయడానికి.. ట్రాఫిక్ ను క్లియర్ చేయడానికి అనివార్యంగా రోప్ పార్టీని ఏర్పాటు చేయాల్సొచ్చింది. ఇంత పెద్ద సంఖ్యలో జర్నలిస్టులు ర్యాలీ చేయడం ఇటీవల కాలంలో ఇదే పేర్కొనదగినది. ర్యాలీకి సిఐటియు రాష్ట్ర నాయకురాలు ధనలక్ష్మి తదితరులు మద్దతు పలికారు. ఫెడరేషన్ రాష్ట్ర నాయకులతోపాటు ఆయా జిల్లాల అధ్యక్ష, కార్యదర్శులు.. కార్యవర్గాలు.. ఇతర సభ్యులు.. మహిళలు సహా పెద్ద సంఖ్యలో పాల్గొనడం నగర ప్రజానీకాన్ని అబ్బురపరిచింది.

# సమయం లేదు మిత్రమా!

## 87 లక్షలు కట్టకుంటే ఇక జప్తు తప్పదు?



**విస్సన్నపేట,మార్చి 4 (వార్తాప్రభ) :** స్థానిక మండల కేంద్రంలో 85 లక్షల రూపాయలు ప్రజలు రెండు లక్షల రూపాయలు ప్రభుత్వ కార్యాలయాలు నుండి ఇంటి పన్నులు వసూలు కావాలని డిప్యూటీ ఎంపీడీవో శివకుమార్ మీడియా సమావేశంలో తెలిపారు. ఎంపీడీవో కార్యాలయం, ఎంపీడీవో షాపింగ్ కాంప్లెక్స్ తదితరాలకు సంబంధించి 56,318 రూపాయలు కార్యాలయం పన్నును ఎంపీడీవో చిన్న రాట్నాలు స్వర్ణ పంచాయితీ ఖాతాకు ప్రప్రదమంగా జమ చేసి ఇతర ప్రభుత్వ కార్యాలయాల అధికారులకు ఆదర్శంగా నిలిచారన్నారు. మిగిలిన ప్రభుత్వ కార్యాలయాలకు సంబంధించి రెండు లక్షల రూపాయల వరకు జమ కావలసి ఉన్నది అని చెప్పారు. మండల కేంద్రంలో అత్యధిక భవన సముదాయాలు ఉన్న యజమానులు గ్రామపంచాయతీ అభివృద్ధి లక్ష్యంగా అలసత్వం లేకుండా ఇంటి పన్ను, వాటర్ పన్ను త్వరితగతిన జమ చేయాలన్నారు . ఈ కార్యక్రమంలో ఈవో హరికృష్ణ కుమార్ పాల్గొన్నారు.

# స్వర్ణ పంచాయతీ యాప్ ద్వారా ఇంటి పన్నులు చెల్లించవచ్చు

## పంచాయతీ అధికారి రాఘవన్...



**పెనుగంచిప్రోలు,మార్చి 4 (వార్తాప్రభ) :** స్వర్ణ పంచాయతీ యాప్ ద్వారా ఇంటి యజమానులు ఇంటి పన్ను చెలించ వచ్చునని డివిజన్ పంచాయతీ అధికారి రాఘవన్ తెలిపారు.ఇంటి పనుల వసూళ్లు పై పెనుగంచిప్రోలు పంచాయతీ కార్యాలయం లో బుధవారం సిబ్బంది కి సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజలు సానుకూలంగా ఇంటి పన్ను లు కులాయి పన్నులు చెలించాలని తెలిపారు.మార్చి 15 కల్లా బకాయిలు 100% వసూలు చేయాలని ఆదేశించారు.ఐదు సంవత్సరాలుగా వున్న మొండి బాకీ లకు ప్రత్యేక నోటీసులు జారిచేసి అవసరం అయితే కళాయి కనక్షన్ డమ్మీ చేసి అయిన బకాయిలు వసూలు చేయాలన్నారు.అవసరం అయితే కోర్డు చర్యలు తీసుకోవాలన్నారు.మండలం లో 58శాతం మాత్రమే వసూలు అయినాయని, పెనుగంచిప్రోలు పంచాయతీ 53 శాతం పూర్తి అయినాయని తెలిపారు.అలాగే ప్రజలు పన్నులు చెలించి పంచాయతీ అభివృద్ధి కీ సహకరించగలరనీ కోరారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపిడిఓ కెవి సుభారావు,పంచాయతీ కార్యదర్శి జి. శ్యామ్ కుమార్, తిరుపతి రావు, లెనిన్, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# అంకిత బావంతో పనిచేసిన సుందర రామయ్య..

## -అభినందన సభలో ఎంపిపి మార్కాపూడి గాంధీ



**పెనుగంచిప్రోలు,మార్చి 4 (వార్తాప్రభ) :** మండల పరిషత్ కార్యాలయం పెనుగంచిప్రోలు లో మండలపరిషత్ అసిస్టెంట్ ఇంజినీర్ గా పనిచేసి పదవీ విరమణ చేసిన ఎ వి ఎన్ ఎల్ సుందరరామయ్య కి పదవీ విరమణ అభినందన సభ బుధవారం ఏర్పాటుచేయడమైనది. ఈ కార్యక్రమంలో లో ఎంపీపీ మార్కపూడి గాంధీ మాట్లాడుతూ ఏ ఈ సుందర రామయ్య ఉద్యోగాన్ని ఎంతో అంకితభావంతో పని చేసి ఎక్కడ చిన్న పొరపాటు లేకుండా అందరి మన్ననలు పొందారు, కావున ప్రస్తుతం పనిచేయుచున్న ఇంజనీరింగ్ అసిస్టెంట్స్ అందరూ సుదరరామయ్య ని ఆదర్శంగా తీసుకొని పనిచేసి మంచిపేరు తెచ్చుకోవాలని తెలియజేశారు, ఎంపిడిఓ శ్రీమతి జి శ్రీను కూడా సుందరరామయ్య సిన్సియారిటి గురించి తెలియజేశారు,జడ్పీటీసీ ఊట్ల నాగమణి , సర్పంచ్ లు,ఎంపీటీసీ లు వార్డు మెంబెర్స్, మండలస్థాయి అధికారులు,పంచాయతీ కార్యదర్శులు, ఎంపిడిఓ ఆఫీసు సిబ్బంది,సన్మాన గ్రహీత సుందర రామయ్య సతీమణి శ్రీమతి లక్ష్మి సుజాత తదితరులు పాల్గొన్నారు,

# గీతా పఠనంలో త్రివేణి విద్యార్థులు ప్రతిభ



**గుడివాడ,మార్చి 4 (వార్తాప్రభ) :** భారతి వికాస్ పరిషత్ నిర్వహించిన గీతా పఠనం పోటీలలో త్రివేణి ఇంగ్లీషు మీడియం విద్యార్థులు ప్రతిభ కనబర్చి పలు బహుమతులు సాధించిట్లు పాఠశాల డైరెక్టర్ నిమ్మగడ్డ శివశంకర్ తెలిపారు. బుధవారం స్థానిక పాటిమీద గల త్రివేణి ఇంగ్లీషు మీడియం పాఠశాలలో గీతా పఠనం పోటిలలో మొదటి, రెండవ బహుమతులు సాధించిన విద్యార్థులు ఎన్.రీతు, లక్ష్మీకుమారి, యశస్వి, ప్రేమజ్యోతిలను అభినందించే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డైరెక్టర్ శివశంకర్ మాట్లాడుతూ భారతి వికాస్ పరిషత్ ఆధ్వర్యంలో స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకొని నిర్వహించిన గీతా పఠనం పోటీలలో మా పాఠశాల విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని దేశభక్తి, నైతిక విలువలు, సంస్కృతి పట్ల గౌరవం, ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించే ఉద్దేశంతో నిర్వహించిన పోటిలలో ప్రతిభను ప్రదర్శించి విశిష్ట ఫలితాలు సాధించాడం గొప్ప విషయమన్నారు.

# విద్యార్థులు చదువుపైనే దృష్టి కేంద్రీకరించాలి





**హనుమాన్ జంక్షన్,మార్చి 4 (వార్తాప్రభ) :** పరీక్షల సమయం ఆసన్నమైనందున విద్యార్థులందరూ చదువు పైన దృష్టి కేంద్రీకరించాలని ఏపీయూడబ్ల్యూజే జిల్లా ఉపాధ్యక్షులు అట్లూరి రాజశేఖర్ విద్యార్థులకు సూచించారు. ఏపీయూడబ్ల్యూజే ఆధ్వర్యంలో ప్రముఖ ఫోటోగ్రాఫర్ ధనియాల సాయి గణపతి ఆర్థిక సహకారంతో బాపులపాడు మండలం వేలేరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పదవ తరగతి విద్యార్థులకు ప్యాడ్లు పెన్నులు తదితర పరీక్ష సామాగ్రిని పంపిణీ చేశారు. బుధవారం ఉదయం పాఠశాల ఆవరణలో జరిగిన కార్యక్రమంలో రాజశేఖర్ మాట్లాడుతూ మరో పది రోజుల్లో 10వ తరగతి పరీక్షలు ప్రారంభమవుతున్నాయని ఈ సమయంలో విద్యార్థులు సెల్ఫోన్, టీవీ, సోషల్ మీడియాకు దూరంగా ఉండాలని సూచించారు. ఏకాగ్రతతో చదివి మంచి మార్కులు సాధించాలని ఆకాంక్షించారు. రిటైర్డ్ పిఈటి అక్కినేని రాఘవేంద్రరావు మాట్లాడుతూ విద్యార్థులు తల్లిదండ్రుల కష్టాన్ని గుర్తించి బాగా చదువుకుని మంచి మార్కులు సాధించాలన్నారు. పాఠశాల హెచ్ఎం కొమ్మ విజయకుమార్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం తమ పాఠశాల విద్యార్థులకు పరీక్ష సామాగ్రిని అందిస్తున్న గణపతి కి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా గత రెండేళ్లుగా పదవ తరగతిలో పాఠశాల ప్రథమ స్థానం సాధించిన విద్యార్థులకు అట్లూరి రాజశేఖర్ జ్ఞాపికతో పాటు వెయ్యి రూపాయల నగదు బహుమతిని అందజేశారు.అరుగొలనులో విద్యార్థినీ విద్యార్థులకు పరీక్ష అట్టలు, పెన్నులు, రబ్బర్లు, పెన్సిల్లు, హాల్ టిక్కెట్ల కవర్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ఏపీయూడబ్ల్యూజే నాయకులు ధనియాల అప్పారావు,పరుచూరి రామకృష్ణ, అక్కినేని ఫణీంద్ర నల్లగంచు రామకృష్ణ, దాసరి చెంచు కృష్ణ, ఉపాధ్యాయులు పాల్, అరుణ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థి దశలోనే చట్టాలపై అవగాహన అవసరం: ఎస్ ఐ సురేష్

## -విశ్వకవి హైస్కూల్ లో జర్నలిస్ట్ కు ఎస్ ఐ లకు సన్మానం






**హనుమాన్ జంక్షన్,మార్చి 4 (వార్తాప్రభ) :** మీ తల్లిదండ్రుల కష్టం గుర్తించి విద్యార్థులు చక్కగా చదువుకొని భావిభారత పౌరులు కావాలని హనుమాన్ జంక్షన్ పోలీస్ స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్ వెలుగుల సురేష్ అన్నారు. హనుమాన్ జంక్షన్ లో విశ్వకవి ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ 25 సంవత్సరాలు పూర్తిచేసుకున్న సందర్భంగా ఇటీవల రజితోత్సవ వేడుకలు వైభవంగా నిర్వహించారు. ఆ సందర్భాన్ని పురస్కరించుకొని బుదవారం ఉదయం గుడివాడ రోడ్ లోని విశ్వకవి ఆవరణలో ప్రిన్సిపాల్ కొమ్మినేని అనిత, కరస్పాండెంట్ కొమ్మినేని ముఖర్జీ ఆధ్వర్యంలో వివిధ రంగాల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు సర్టిఫికేట్లు జ్ఞాపికలను ఎస్ ఐ సురేష్,ఎస్ ఐ లంక సత్య కళ, సీనియర్ జర్నలిస్ట్ తాడి రంగారావు నిర్వాహకుల చేతుల మీదుగా అందజేశారు.ఈ సందర్భంగా ఎస్ ఐ సురేష్ మాట్లాడుతూ మీ జీవితంలో 16 సంవత్సరాలు కష్టపడి చదివితే 60 సంవత్సరాల జీవితం సుఖమయంగా ఉంటుందన్నారు. చదువుకోవాల్సిన సమయాన్ని వాయిదా వేయవద్దన్నారు. అలాగే మార్కులకోసమే చదవద్దన్నారు. టీచర్లు చెప్పింది పాలో అయి 90 మందిలో ఒకడిగా కాకుండా 10 మందిలో ఒకడిగా ఉండాలన్నారు.అప్పుడే జీవితానికి సార్థకత ఏర్పడుతుందన్నారు. హనుమాన్ జంక్షన్ పోలీస్ స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్ 2 లంక సత్య కళ మాట్లాడుతూ విద్యార్థులకు పోక్సో చట్టం గురించి కూలంకషంగా వివరించారు. అలాగే గుడ్ టచ్ బాడ్ టచ్ గురించి వివరించారు. డ్రగ్స్ కు దూరంగా ఉండాలని హ్యాపీ ఫీల్ కోసం జీవితాన్ని ఫణంగా పెట్టవద్దన్నారు. విశ్వకవి ప్రిన్సిపాల్ కొమ్మినేని అనిత, కరస్పాండెంట్ కొమ్మినేని ముఖర్జీ అతిథులను సన్మానించి మేమొంటోలను అందజేశారు.

# ఎస్సీల సమస్య కు శాశ్వత పరిష్కారం చూపిన టీడిపి నేత పొన్నం బాలాజీ..



**పెనుగంచిప్రోలు,మార్చి 4 (వార్తాప్రభ) :** పెనుగంచిప్రోలు మండలం లోని, గుమ్మడి దూర్రు గ్రామం లో సొంత నిధులతో ఎకరం పొలాన్ని ఎస్సీ కుల స్మశానానికి కేటాయించిన తెలుగుదేశం పార్టీ నాయకులు పోలంపల్లి మునేరు డ్యామ్ చైర్మన్ పొన్నం బాలాజీ గ్రామం లో మంచి పనులతో పోటీ పడదాం గొడవలు పెట్టడం కుట్రలు పడటం ఆపండి అని పొన్నం బాలాజీ అన్నారు. పెనుగంచిప్రోలు మండలంలోని గుమ్మడిదూరు గ్రామంలో ఎన్నో ఏళ్ళు గా స్మశానం లేక ఎస్సీ కమ్యూనిటి అవస్థలు పడుతుంటే ఆ సమస్యను గుమ్మడిదుర్రు వాసి నక్క వెంకట్రావు(విలేఖరి ) పొన్నం బాలాజీ దృష్టికి తీసుకొని వచ్చారు. ఆ సమస్యను విన్న పొన్నం బాలాజీ వెంటనే తన వంతు కృషిగా ఒక్క ఎకరం పొలం సొంత నిధులతో కొని స్మశాన వాటిక కేటాయిస్తాను అని హామీ ఇచ్చి, దానిని నెరవేర్చటశీ పట్ల పలువురు ఎస్సీ కుల పెద్దలు హర్షశీ చేశారు.ఈ సందర్భంగా పొన్నం బాలాజీ మాట్లాడుతూ దూర ప్రాంతంలో ఉన్న తన కులం పట్ల ఎంతో మమతా అనురాగాలు కలిగిన వ్యక్తి నక్క వెంకట్రావు(విలేఖరి )అని ఈ స్మశాన సమస్యను తీసుకొని వచ్చి దీనిని ఎలాగైనా మీరు చేయాలని అంటే, నేను ఏదో రకంగా చేస్తా అని నక్క వెంకట్రావుకు హామీ ఇవ్వడం జరిగిందన్నారు.దానికి ఇప్పుడు సమయం వచ్చి ఈ ఎకరం పొలాన్ని ఎస్సీ కులానికి స్మశాన వాటిక ఇవ్వడం జరిగిందని,అదేవిధంగా గ్రామంలో రాజకీయం కేవలం ఎలక్షన్ ఉన్నప్పుడు మాత్రమే చేయాలని మిగతా రోజుల్లో గ్రామ అభివృద్ధికి అందరు కూడా సహకరించాలని వీలైతే అభివృద్ధిలో పోటీ పడదాం కానీ కుట్రలు పన్నటం గొడవలు పెట్టడం అలాంటి వాటిల్లో నేను దూరంగా ఉంటానని తెలిపారు. ఈ సందర్భంగా పొన్నం బాలాజీ శ్రీమతి విజయలక్ష్మి లకు ఎస్సీ కుల పెద్దలు సన్మానం చేశారు.ఈ కార్యక్రమంలో పొందూరు నాగేశ్వరరావు, రిపోర్టర్ నక్క వెంకట్రావు , సీనియర్ టీ డి పి నేత యార్లగడ్డ విశ్వనాథం, కంచెటి రాంబాబు, మండెపూడి రామ్మోహన్ రావు, నక్క సుధాకర్, నక్క చిన్న పుల్లయ్య, ఆలూరి శ్రీనివాసరావు, పలువురు గ్రామ రైతులు, ఎస్సీ సంఘ నేతలు తదితరులు పాల్గొన్నారు...

# అఖండ జ్యోతి స్థాపనతో ప్రారంభమైన తిరుపతమ్మ చిన్న తిరునాళ్ళ మహోత్సవాలు..





**పెనుగంచిప్రోలు,మార్చి 4 (వార్తాప్రభ) :** అఖండ జ్యోతి స్థాపనతో తిరుపతమ్మ అమ్మవారి చిన్న తిరునాళ్ళ బుధవారం వైభవంగా ప్రారంభమైంది,ముందుగా డిప్యూటీ కమిషనర్ మరియు ఆలయకార్యనిర్వాహణాదికారి బి. మహేశ్వర రెడ్డి, ఉత్సవ కమిటీ చైర్మన్ చుంచు రమేష్ బాబు ఆలయ ప్రధాన అర్చకులు మర్రే బోయిన గోపి బాబు,ప్రత్యేక పూజలు చేసి ఆఖండజ్యోతి స్థాపనతో ఉత్సవాలు ప్రారంబించారు.అమ్మ వారిని భక్తులు పెద్ద సంఖ్యలో దర్శించు కున్నారు భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలుగకుండా ఆలయ ఏ.ఈ.ఓ. జంగం శ్రీనివాసరావు ప్రభుత్వ పలు శాఖల అధికారుల సహకారం తో తగిన ఏర్పాట్లు చేశారు. తహసీల్దార్ శాంతి లక్ష్మి అధికారులను సమన్వయ పరుస్తూ చిన్న తిరునాళ్ళ ఏర్పాట్లు పర్యవేక్షణ చేస్తున్నారు.శానిటేషన్ విషయం లో ఎంపిడివో జి. శ్రీను, గ్రామ సర్పంచ్ వేల్పుల పద్మ కుమారి, పంచాయతీ కార్యదర్శి జి. శ్యామ్ కుమార్ ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారు.

**పటిష్ఠ బందోబస్తు :** తిరుపతమ్మ అమ్మ వారి చిన్న తిరునాళ్ళ కు నందిగామ ఏసిపి లలిత కుమారి ఆధ్వర్యంలో జగ్గయ్యపేట సిఐ వెంకటేశ్వరరావు పర్యవేక్షణ లో ప్రతిష్ట బందోబస్తు ఏర్పాట్లు చేశారు.తిరునాళ్ళ కు వచ్చిన భక్తులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా స్థానిక ఎస్ఐ అర్జున్ పర్యవేక్షణ చేస్తున్నారు. శానిటేషన్ పనులు : తిరుపతమ్మ చిన్న తిరునాళ్ళ సందర్భంగా గ్రామ సర్పంచ్ వేల్పుల పద్మ కుమారి, పంచాయతీ కార్యదర్శి జి.శ్యామ్ కుమార్, ఆలయ ప్రాంగణం లో పారిశుధ్య నిర్వహణ లో భాగంగా శానిటేషన్, బ్లీసింగ్, చల్లించారు, భక్తులకు వినోదం కోసం ఏర్పాటు చేసిన జయంతి విల్, బ్రేక్ డ్యాన్స్,పరిసరాలను పరిశీలించారు.ఈ కార్యక్రమం లో కమిటీ చైర్మన్ చుంచు రమేష్ బాబు, ఆలయ ఈ ఈ రమా, సూపర్ డెంట్ రాజు,ఏ.ఈ. రాజు, అరవింద్, గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కొత్త పల్లి సతీష్ కుమార్, మండల సమైఖ్య అధ్యక్షురాలు కర్ల కోటేశ్వరి,కమిటీ సభ్యులు గుగులోత్ రమేష్ తదితరులు పాల్గొన్నారు..

# వైసిపి బలోపేతమే ప్రధాన లక్ష్యం

- జగన్ ను కలిసిన ఎమ్మెల్సీ, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి



**నందిగామ,మార్చి 4 (వార్తాప్రభ) :** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు,మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డిని పార్టీ కేంద్ర కార్యాలయంలో ఎమ్మెల్సీ డాక్టర్ అరుణ్ కుమార్, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి మద్దుకూరి సాయిబాబులు బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ డాక్టర్ అరుణ్ కుమార్ మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో కార్యకర్తలే పార్టీకి ప్రధాన బలం అవుతారని,అందరూ ఐక్యంగా పనిచేసి పార్టీని బలోపేతం చేయాలని ఎమ్మెల్సీ అరుణ్ కుమార్ సూచించారు.ఈ సందర్భంగా రాష్ట్ర సంయుక్త కార్యదర్శి సాయిబాబు మాట్లాడుతూ ప్రతి నియోజకవర్గంలో వైఎస్ఆర్సిపి సంస్థాగత నిర్మాణాన్ని మరింత పటిష్టం చేయాలని లక్ష్యంతో పనిచేస్తామని, నియోజకవర్గస్థాయి సమావేశాలతో మరింత బలోపేతం చేసి ప్రతి గ్రామం, ప్రతి వార్డు,ప్రతి డివిజన్ స్థాయి కమిటీల్ని ఏర్పాటు చేసి బలోపేతం చేయడమే ప్రధాన లక్ష్యంగా పనిచేస్తామన్నారు. గ్రామస్థాయిలో ప్రతి కార్యకర్తకు ప్రాధాన్యత కల్పించి కష్టపడి పనిచేసే వారికి మంచి అవకాశాలు అందిస్తామని పేర్కొన్నారు. రానున్న ఎన్నికల్లో నందిగామ నియోజకవర్గంలో వైసిపి పార్టీ మరింత బలపడి భారీ మెజార్టీతో గెలవబోతుందని ఆశాభావాన్ని వ్యక్తపరిచారు.

# పీసీసీ చీఫ్ వైయస్ షర్మిల 6 న జిల్లా పర్యటన



**పెడన,మార్చి 4 (వార్తాప్రభ) :** మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి కుమార్తె ఆంధ్రప్రదేశ్ పిసిసి అధ్యక్షులు వైయస్ షర్మిల మార్చి 6న కృష్ణా జిల్లా లో పర్యటించనున్నారని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఓబీసీ చైర్మన్ పెడన నియోజకవర్గం ఇంచార్జి సొంటి నాగరాజు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన బుధవారం మీడియాతో మాట్లాడుతూ వైయస్ షర్మిల రెడ్డి మార్చి 6 తేదీన అవనిగడ్డ, గుడివాడ నియోజకవర్గాల లో పర్యటిస్తారని అన్నారు. కాంగ్రెస్ నాయకులు షర్మిల అభిమానులు ఈ కార్యక్రమంలో పాల్గొని జయప్రదం చేయాల్సిందిగా కోరారు....

# అయ్యప్పస్వామి సేవలో మాజీ ఎమ్మెల్యే



**కోడూరు,మార్చి 4 (వార్తాప్రభ) :** కోడూరు అయ్యప్పస్వామి దేవాలయం వద్ద అయ్యప్ప స్వామి జన్మ నక్షత్ర పూజలు బుధవారం ఘనంగా జరిగాయి.ఈ పూజలకు అవనిగడ్డ మాజీ ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ బాబు విచ్చేసి స్వామివారి ని దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈసందర్భంగా ఆలయ ధర్మకర్త బడే భావనారాయణ రమేష్ బాబును దుశ్యాలువతో సత్కరించి స్వామివారి ప్రసాదాన్ని అందించారు.

# ఘనంగా వరుపుల రాజా వర్ధంతి

## తెదేపా శ్రేణుల ఘన నివాళి




**రౌతులపూడి,మార్చి 4 (వార్తాప్రభ) :** రౌతులపూడి మండలం ములగపూడి గ్రామంలో ప్రత్తిపాడు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ దివంగత నేత వరుపుల రాజా మూడో వర్ధంతి సందర్భంగా ఏరియా ఆసుపత్రి రోగులకు మండల టిడిపి నాయకులు, మాజీ ఎంపీపీ యిటంశెట్టి సూర్య భాస్కరరావు ఆధ్వర్యంలో దుప్పట్లు పంపిణీ చేశారు. టిడిపి నాయకులు తమరాల సత్యనారాయణ ఆధ్వర్యంలో అన్నదానం ఏర్పాటు చేశారు.అనంతరం రౌతులపూడి ప్రాథమిక ఏరియా ఆసుపత్రి మాజీ ఎంపీపీ సూర్య భాస్కర్ రావు, అశోక్ ల ఆధ్వర్యంలో రోగులకు దుప్పట్లు,యువత అధ్యక్షుడు పైల అశోక్ రొట్టెలు, పాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కత్తిపూడి సత్రం చైర్మన్ ప్రత్తిపాడు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత యాళ్ళ జగదీష్, తెలుగు దేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# 2టౌన్ సిఐ అధ్వర్యంలో విద్యార్థులకు కరాటేపై శిక్షణ



**గుడివాడ,మార్చి 4 (వార్తాప్రభ) :** అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని బుధవారం గుడివాడ టూ టౌన్ సిఐ హనీఫ్ అధ్వర్యంలో విద్యార్థినిలకు కరాటే పై అవగాహన కల్పించారు. స్థానిక ఆంధ్ర కేసరి టంగుటూరి ప్రకాశం పంతులు గర్ల్స్ హైస్కూల్‌లో విద్యార్థినులకు ప్రత్యేక అవగాహన కార్యక్రమం 2టౌన్ సిఐ హనీఫ్, ఎస్ఐ శిరీషల అధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థినులకు ప్రమాద సమయంలో తమను తాము ఎలా రక్షించుకోవాలి, ధైర్యంగా ఎలా ఎదుర్కోవాలి అనే అంశాలపై కరాటే ద్వారా ప్రాక్టికల్‌గా ప్రదర్శనలు ఇచ్చి అవగాహన కల్పించారు. అలాగే మహిళల భద్రత కోసం పోలీస్ శాఖ తీసుకుంటున్న చర్యలను వివరించి, అవసరమైనప్పుడు వెంటనే పోలీసులను సంప్రదించాలని సూచించారు.

# ఫిట్‌గా ఉంటేనే అన్నింటా ఫస్ట్‌గా ఉంటాం..

● ఆరోగ్యవంతమైన ఉద్యోగులే సమర్థవంతమైన పాలనకు బలం ● శారీరక దృఢత్వం.. మానసిక ప్రశాతంతకు మార్గం ● మానసిక ఆరోగ్యంతోనే మంచి ఆలోచనలు వస్తాయి ● మహిళా ఉద్యోగుల సామర్థ్యానికి ప్రతీకగా క్రీడా పోటీలు ● జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ ● శాప్ ఛైర్మన్ అనిమిని రవి నాయుడు







**విజయవాడ,మార్చి 4 (వార్తాప్రభ) :** శారీరక, మానసిక ఆరోగ్యం ప్రతిఒక్కరి జీవితంలో అత్యంత కీలకమని.. ఫిట్‌గా ఉంటేనే వ్యక్తిగత జీవితం, వృత్తి జీవితంలో ఉత్తమ ఫలితాలు సాధించగలమని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు. ఏపీ ఎన్జీజీవో అసోసియేషన్ మహిళా ఉద్యోగుల విభాగం ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకల్లో భాగంగా బుధవారం ఇందిరాగాంధీ మునిసిపల్ మైదానంలో క్రీడా పోటీలను జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ.. శాప్ ఛైర్మన్ అనిమిని రవినాయుడు, ఏపీ ఎన్‌జీజీవో రాష్ట్ర అధ్యక్షులు ఎ.విద్యాసాగర్, ప్రధాన కార్యదర్శి డీవీ రమణ, ఏపీ ఎన్‌జీజీవో మహిళా విభాగం రాష్ట్ర ఛైర్‌పర్సన్ నిర్మలకుమారి, కన్వీనర్ పి.మాధవి తదితరులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ మనం చేసే పనిద్వారా మంచి ఫలితాలు సాధించాలంటే శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక ఆరోగ్యమూ ముఖ్యమేనని.. అందుకే రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా యోగాంధ్ర మాసోత్సవాలు నిర్వహించినట్లు తెలిపారు. ప్రభుత్వ ఉద్యోగులు శారీరకంగా, మానసికంగా ఆరోగ్యంగా ఉండటం సమర్థవంతమైన పాలనకు కీలకమని.. ప్రజలకు నాణ్యమైన సేవలు అందించాలంటే ఉద్యోగులు ఉత్సాహం, ఏకాగ్రత, సానుకూల దృక్పథంతో పనిచేయాల్సి ఉంటుందని ఆయన తెలిపారు. మానసిక ప్రశాంతత ఉంటే నిర్ణయాలు స్పష్టంగా తీసుకోవచ్చని, ఒత్తిడిని సమర్థంగా ఎదుర్కోవచ్చని వివరించారు. ఈ నేపథ్యంలో ఏపీ ఎన్‌జీజీవో మహిళా విభాగం ఆధ్వర్యంలో ఇలాంటి క్రీడా పోటీలు నిర్వహించడం స్ఫూర్తిదాయకం, అభినందనీయమని కలెక్టర్ లక్ష్మీశ పేర్కొన్నారు.

**ఆడాలి.. ఆనందంగా ఉండాలి: శాప్ ఛైర్మన్ అనిమిని రవినాయుడు..** మహిళా ఉద్యోగులను చైతన్యవంతులను చేసి కొత్త ఉత్సాహంతో ముందుకెళ్లేలా చేసేందుకు క్రీడా పోటీలు నిర్వహించడం అభినందనీయమని శాప్ ఛైర్మన్ అనిమిని రవినాయుడు పేర్కొన్నారు. వ్యవస్థలు సజావుగా ముందుకెళ్తున్నాయంటే అందుకు ఉద్యోగుల సమర్థతే కారణమని, సమాజ హితం కోసం నిత్యం శ్రమిస్తున్న ఉద్యోగులు శారీరకంగా, మానసికంగా ఆరోగ్యంగా ఉండటం ముఖ్యమని అన్నారు. ఇందుకు క్రీడలు, నిత్య వ్యాయామం దోహదం చేస్తాయన్నారు. ఒత్తిడిని అధిగమించి కొత్త ఉత్సాహంతో చేస్తున్న పని ద్వారా మంచి ఫలితాలు సాధించేందుకు క్రీడలు దోహదం చేస్తాయని పేర్కొన్నారు. గౌరవ ముఖ్యమంత్రి ఆరోగ్య ఆంధ్ర, క్రీడాంధ్ర సాధన దిశగా దిశానిర్దేశం చేస్తున్నారన్నారు. గౌరవ పీఎం ఫిట్ ఇండియా ద్వారా ప్రతిఒక్కరినీ భాగస్వాములను చేస్తున్నారని రవినాయుడు అన్నారు. ఇప్పటికే రాష్ట్రంలో వివిధ క్రీడలను విజయవంతంగా నిర్వహిస్తున్నామని.. భవిష్యత్తులో గౌరవ ప్రజాప్రతినిధులు, ఐఏఎస్, ఐపీఎస్ తదితర అధికారులతో మూడు నాలుగు రోజులపాటు క్రీడా పోటీలను నిర్వహించాలనే యోచనలో ఉన్నట్లు రవినాయుడు తెలిపారు. ఉద్యోగుల సంక్షేమంపై ఈ ప్రభుత్వం దృష్టిసారిస్తోందని.. ఇది ఉద్యోగులు గౌరవంగా జీవించేలా చేయాలన్న తపన ఉన్న ప్రభుత్వమని పేర్కొన్నారు.

**ఏపీ ఎన్‌జీజీవో రాష్ట్ర అధ్యక్షులు ఎ.విద్యాసాగర్ మాట్లాడుతూ...** క్రీడలు ఆరోగ్యాన్ని మెరుగుపరచడమే కాకుండా జట్టు భావన, నాయకత్వ లక్షణాలు, సమయపాలన, ఆత్మవిశ్వాసం వంటి గుణాలను పెంపొందిస్తాయని చెప్పారు. కార్యాలయ పనులతో పాటు ఆరోగ్యంపై కూడా దృష్టి పెట్టాలని సూచించారు. మహిళా ఉద్యోగులు ప్రతి రంగంలోనూ ముందంజలో ఉన్నారని, క్రీడల్లోనూ తమ ప్రతిభను చాటుకోవాలని ఆకాంక్షించారు. ఇటువంటి కార్యక్రమాలు ఉద్యోగుల్లో ఉత్సాహాన్ని పెంపొందించడంతో పాటు పరస్పర అవగాహన, ఐక్యతను బలోపేతం చేస్తాయని పేర్కొన్నారు. ఏటా అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళా విభాగం ఆధ్వర్యంలో విజయవంతంగా క్రీడా పోటీలను నిర్వహించడంలో భాగస్వాములమవుతున్న ప్రతిఒక్కరికీ అభినందనలు తెలియజేస్తున్నట్లు విద్యాసాగర్ అన్నారు.

**ఏపీ ఎన్‌జీజీవో మహిళా విభాగం రాష్ట్ర ఛైర్‌పర్సన్ నిర్మలకుమారి మాట్లాడుతూ..** ఆరోగ్యకర జీవనశైలిని అలవర్చుకోవడం ద్వారా సమాజానికి ఆదర్శంగా నిలవాలనే లక్ష్యంతో ఏటా క్రీడా పోటీలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఉద్యోగ బాధ్యతలు, కుటుంబ బాధ్యతల మధ్య సమతుల్యత సాధించాలంటే శారీరకంగా, మానసికంగా దృఢంగా ఉండటం అత్యంత అవసరమని పేర్కొన్నారు. కార్యాలయాల్లో ఏర్పడే ఒత్తిడిని తగ్గించడంలో క్రీడలు కీలక పాత్ర పోషిస్తాయని, ఉద్యోగుల్లో సానుకూల దృక్పథాన్ని పెంపొందిస్తాయని తెలిపారు. శారీరకంగా దృఢంగా ఉంటే పనితీరు మెరుగుపడుతుందని, మానసిక ప్రశాంతతతో తీసుకునే నిర్ణయాలు శాఖ ప్రతిష్ఠను పెంచుతాయని పేర్కొన్నారు. మహిళా ఉద్యోగులు ప్రతి రంగంలోనూ తమ ప్రతిభను చాటుతున్న ఈ సమయంలో, క్రీడా వేదికల ద్వారా వారి సామర్థ్యాన్ని మరింత వెలుగులోకి తీసుకురావడమే ఈ కార్యక్రమాల ముఖ్య ఉద్దేశమని నిర్మలకుమారి తెలిపారు. కార్యక్రమంలో ఏపీ ఎన్‌జీజీవో మహిళా విభాగం రాష్ట్ర కన్వీనర్ పి.మాధవి ప్రతినిధులు కె.శివలీల, వి.శాంతిశ్రీ, బి.జానకి, ఎం.సరస్వతి, బి.విజయశ్రీ, సీహెచ్ నాగమల్లేశ్వరి, ఎస్.దివ్య, వి.సురేఖ, పి.తులసీరత్నం తదితరులు పాల్గొన్నారు.

## పేదలు నివసించే కాలనీలలో మౌలిక వసతులు కల్పించండి

● రెడ్డిగూడెంలో పక్కాగృహాలు మంజూరు చేయాలి
● జి.కొండూరు, మైలవరంలోని పూరగుట్ట
● లేఅవుట్లలో రహదారులు, విద్యుత్ సౌకర్యం, డ్రైనేజీ,తాగునీటి సదుపాయాలు ఏర్పాటు చేయాలి
● అసెంబ్లీలో ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసిన మైలవరం ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు



**మైలవరం,మార్చి 4 (వార్తాప్రభ) :** పేదలు నివసించే కాలనీలలో కనీస మౌలిక వసతులు కల్పించాలని మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాదు ప్రభుత్వా నికి విజ్ఞప్తి చేశారు.ఏపీ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో భాగంగా ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు బుధవారం సభలో మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో లక్షలాది ఇంటిపట్టాలు ఇచ్చి గొప్పలు చెప్పుకున్నారని, కానీ అప్పటి కాలనీల్లో ఇళ్ళు నిర్మించుకున్న వారు చాలా అవస్థలు పడుతున్నారని తెలిపారు.మైలవరం నియోజకవర్గంలో 69 కాలనీలు ఏర్పాటు చేసి, సుమారు 16,700 ప్లాట్లు పేదలకు కేటాయించ గా కేవలం 2,000లోపు గృహ నిర్మాణాలు సంపూర్ణంగా పూర్తి చేశారన్నారు. ఇబ్రహీంపట్నం లోని గాజులపేట, కొండపల్లి, ఈలప్రోలు, జి.కొండూరు, మైలవరంలోని పూరగుట్ట ఏరియా ల్లో లేఅవుట్లు ఏర్పాటు చేశారన్నారు. కాలనీల్లో చాలా చోట్ల రహదారులు, విద్యుత్తు సౌకర్యం, డ్రైనేజీ వ్యవస్థ, తాగునీటి సదుపాయం కూడా లేవన్నారు. దీనివల్ల మిగిలిన వారు ఆయా కాలనీలలో ఇళ్ళు నిర్మించుకోవడానికి ముందుకు రావడం లేదన్నారు.పేదల అవస్థలను ఏడాది క్రితం ఏపీ గృహనిర్మాణ శాఖ మంత్రి కొలుసు పార్థసారథి, హౌసింగ్ అధికారులతో కలసి స్వయంగా పరిశీలించినట్లు స్పష్టం చేశారు. ముఖ్యంగా వర్షాకాలంలో ఆయా కాలనీల్లో బురద వల్ల అడుగు తీసి అడుగు వేయలేని పరిస్థితి నెలకొందన్నారు. ట్రాక్టర్లు, టిప్పర్లు తదితర వాహనాలు లోపలికి వెళ్లే అవకాశం లేదన్నారు.ముఖ్యంగా రెడ్డిగూడెం మండలంలో 1,634 మందికి ఇంటిపట్టాలు మంజూరు చేశామని అన్నారు. ఈ మండలం రూరల్ ఏరియాలో ఉండటం వల్ల ఒక్క పక్కాగృహం కూడా మంజూరు చేయలేదన్నారు. రెడ్డిగూడెం గ్రామంలో 400కి పైబడి ప్లాట్లు ఉన్న లేఅవుట్లో కేవలం విద్యుత్తు, నీటి సదుపాయం కల్పించి, పక్కాగృహాలు మంజూరు చేస్తే ఇళ్ళు కట్టుకోవడా నికి ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు.గతప్రభుత్వం ఇల్లు ఇవ్వడం తప్పితే ఆ ఇంట్లో గౌరవంగా జీవించే పరిస్థితులు కల్పించలేదన్నారు. కొత్తగా ఇళ్లస్థలాలు ఇచ్చే లోపు ఆయా కాలనీల్లో మౌలిక వసతులు కల్పించాలని కోరారు.ఇది రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న సమస్య కాబట్టి ప్రభుత్వం దీనిపై ప్రత్యేకంగా దృష్టి సారించాలని కోరారు. గత ప్రభుత్వం ప్రచారానికి ప్రాధాన్యత ఇచ్చింది తప్ప ప్రజల అవసరాలను విస్మరించిందన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం హౌసింగ్ కాలనీలను అభివృద్ధి చేయాలని ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు కోరారు.

## నేతన్నలకు నిరంతర ఉపాధే లక్ష్యం

–రాష్ట్ర చేనేత, జౌళి శాఖ మంత్రి సవిత



**అమరావతి,మార్చి 4 (వార్తాప్రభ) :** జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా రాష్ట్ర సచివాలయంలో ఆప్కో ప్రత్యేక చేనేత స్టాళ్లను ప్రారంభించినట్లు రాష్ట్ర చేనేత, జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత తెలిపారు. 50 శాతం డిస్కౌంట్లపై రాష్ట్రం తయారవుతున్న ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన పట్టు చీరలు, ఇతర చేనేత చీరలు, రెడీమేట్ వస్త్రాలను విక్రయించనున్నామన్నారు. నేతన్నలకు నిరంతరం ఉపాధి కల్పించాలన్న లక్ష్యమే కూటమి ప్రభుత్వ ధ్యేయమన్నారు. రాష్ట్ర సచివాలయంలోని నాలుగు బ్లాక్ వద్ద మూడు చేనేత స్టాళ్లను మంత్రి సవిత బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా స్టాళ్లలో ఏర్పాటు చేసిన చేనేత ఉత్పత్తులను పరిశీలించారు. అనంతరం ఆమె విలేకరులతో మాట్లాడుతూ, రాష్ట్ర సచివాలయ మహిళా ఉద్యోగుల వినతి మేరకు ప్రత్యేక చేనేత స్టాళ్లను ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. రానున్న జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా అన్ని చేనేత ఉత్పత్తులను 50 శాతం డిస్కౌంట్లపై విక్రయించనున్నట్లు వెల్లడించారు. ఈ నెల పదో తేదీ వరకూ ఈ స్టాళ్లను కొనసాగించనున్నట్లు తెలిపారు. ఈ స్టాళ్లలో ప్రఖ్యాత గాంచిన వెంకటగిరి, గద్వాల్, మదనపల్లె, ఉప్పాడ, ధర్మవరం, మంగళగిరి పట్టు, కాటన్ చీరలు, షర్ట్ లు, ఇతర రెడీమేడ్ చేనేత వస్త్రాల విక్రయిస్తున్నామన్నారు.

## ధ్యానంతో సంపూర్ణ ఆరోగ్యం -పిరమిడ్ గురువు డా.పిప్పళ్ళ ప్రసాద్

● కవులూరు గ్రామంలో ధ్యాన సాధనం ● పెద్ద సంఖ్యలో ధ్యాన సాధనంలో పాల్గొన్న గ్రామస్తులు






**జి.కొండూరు(కవులూరు),మార్చి 4 (వార్తాప్రభ) :** ధ్యానం జ్ఞానం ద్వారా ఆలోచనా విధానం మార్చుకుని సంపూర్ణ ఆరోగ్యం పొందవచ్చు అని, ధ్యానం సర్వరోగ నివారిణి అని భీమవరం నుంచి వచ్చి పిరమిడ్ గురువు డా.పిప్పళ్ళ ప్రసాద్ పేర్కొన్నారు. 108 ధ్యాన సాధనలలో భాగంగా 94వ రోజు ఎన్టీఆర్ జిల్లా జి.కొండూరు మండలంలోని కవులూరులో లావణ్య గాయత్రి పిరమిడ్ అండ్ ఆత్మ మిత్రులు (పిఎస్ఎస్ యం) సహకారంతో బుధవారం సాయంత్రం మూడు దేవాలయాల మధ్య గ్రామ చౌరస్తాలో ధ్యాన సాధన కార్యక్రమం నిర్వహించారు.ఈ ధ్యాన సాధన కార్యక్రమానికి ముఖ్య అతిధిగా పిరమిడ్ గురువు డా.పిప్పళ్ళ ప్రసాద్ హాజరయ్యారు.ధ్యాన సాధన కార్యక్రమానికి గ్రామస్తులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.ఈ సందర్భంగా పిరమిడ్ గురువు ప్రసాద్ ప్రసంగించారు.ఆయన తన మురళీ గానంతో భక్తులను ఆధ్యాత్మిక ధ్యానంలోకి తీసుకువెళ్లారు.అలాగే ధ్యానం, జ్ఞానం యొక్క ఆవశ్యకతను తెలియచేశారు. నేటి ప్రపంచంలో ఆర్థిక సమస్యలు, ప్రాపంచిక (లౌకిక, భూసంబంధమైన,రోజువారీ) సమస్యలు సాంఘిక సమస్యలు నుంచి ధ్యానం చేసి తెలుసుకున్న జ్ఞానం ఆచరణలో పెట్టటం వలన అనుభవజ్ఞానంగా చేసుకుని సులభంగా బయట పడవచ్చు అని తెలియజేశారు.ఈ కార్యక్రమం లో దేవినేని సాంబశివరావు, చెరుకూరి వీరయ్య, గరిమెళ్ళ పూర్ణచంద్రరావు, గరిమెళ్ళ వెంకటేశ్వర రావు,భోగినేని మురళి,చెరుకూరి రజిని- శ్రీనివాసరావు దంపతులు,భోగినేని హర్షవర్ధన్, భక్తులు తదితరులు పాల్గొన్నారు.




## ఎన్ వి కె రోడ్డు నిర్మాణ పనులను పరిశీలించిన ఎమ్మెల్యే కృష్ణ ప్రసాద్



**పెడన,మార్చి 4 (వార్తాప్రభ) :** పెడన నియోజకవర్గం పెడన మండలం ఎన్ వి కె రోడ్డు నేలకొండపల్లి నుండి లంకలకలాగుంట మీదుగా నిర్మాణం జరుగుతున్న రహదారి పనులను ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్ బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ అధికారంలోకి రాగానే రాష్ట్రంలో రోడ్లకు పూర్వ వైభవం తెచ్చేలా ముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడు శ్రీకారం చుట్టారని అన్నారు. ఎమ్మెల్యే వెంట టీడీపీ నాయకులు చలపాటి ప్రసాద్ శీరం ప్రసాద్ కట్టా సతీష్ కాగిత నాగేశ్వరావు పంద్రాజు లక్షణ గంధం గోపాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# సీఎం కార్యదర్శి మిశ్రా పై జిల్లా ప్రజల ఆగ్రహం

## –శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్



**మచిలీపట్నం,మార్చి 4 (వార్తాప్రభ) :** కలెక్టర్ అంటే జిల్లాకు పెద్ద. ఎస్పీ అంటే జిల్లా పోలీస్ బాస్. కలెక్టర్ కావడం అంటే మామూలు విషయం కాదు. అందుకోసం దేశంలోనే అత్యంత కఠినమైన పరీక్ష సివిల్స్ లో టాపర్గా నిలవాలి. ఈ పరీక్షలో విజయం సాధించడమంటే, వారు దేశంలోనే అత్యంత ప్రతిభావంతులుగా కీర్తించబడతారు. సివిల్స్ కు ఎంపికైన వారు కేవలం వ్రాత పరీక్ష లో విజయం సాధిస్తే సరిపోదు, వారి యొక్క సమయస్ఫూర్తి, ఖచ్చితత్వం, చురుకుదనం, మాటతీరు, భావ వ్యక్తికరణ అన్నింటా వడపోసి మరీ సివిల్స్ అధికారిని ఎంపిక చేస్తారు. దేశంలోనే అత్యంత ప్రతిష్టాత్మకమైన పోస్టు ఐఏఎస్(సివిల్స్ ). ఐఏఎస్ అధికారికి ఎలాంటి షూ ధరించాలి, ఎలా ప్రవర్తించాలి అని చెప్పడమంటే... అలా చెప్పిన వారిని ఖచ్చితంగా ఒక దురహంకారపూరితమైన వ్యక్తి అని అనక తప్పదేమో! అలాంటి అమర్యాదపూర్వక చర్య ముఖ్యమంత్రి కార్యదర్శి కార్తికేయ మిశ్రా – కృష్ణా జిల్లా కలెక్టర్ డి కె బాలాజీ, జిల్లా ఎస్పి వి వి విద్యాసాగర్ నాయుడు మధ్య చోటు చేసుకుంది. దాంతో ఒక ఐఏఎస్ అధికారితో మరో ఐఏఎస్ అధికారి అనుచితంగా వ్యవహరించడం తీవ్ర చర్చనీయంశమైంది. కృష్ణా జిల్లా కలెక్టర్ డి కె బాలాజీ, కృష్ణా జిల్లా ఎస్పి వి వి విద్యాసాగర్ నాయుడు పట్ల ముఖ్యమంత్రి కార్యదర్శి కార్తికేయ మిశ్రా అనుచితంగా వ్యవహరించినట్లు ఒక ప్రముఖ దిన పత్రిక వార్త ప్రచురించింది.

**పత్రికా కథనం ప్రకారం ..** ఆదివారం సుప్రీంకోర్టు ప్రధాన న్యాయ మూర్తి జస్టిస్ సూర్యకాంత్ రాష్ట్ర పర్యటన ముగిసిన అనంతరం అధికారులంతా గన్నవరం ఎయిర్పోర్టు లాంజ్ లో ఉండగా అక్కడికి సీఎం కార్యదర్శి కార్తికేయ మిశ్రా వచ్చారు. కృష్ణా కలెక్టర్ డీకి బాలాజీని పిలిచి... టై కట్టుకోవడమేమిటి? కోటు అలాగేనా వేసుకునేది, లేస్ ఉన్న షూస్ వేసుకోలేదంటూ మండిపడ్డారు. అనూహ్య ఘటనతో బాలాజీ ఒక్కసారిగా విస్తుపోయారు. అదేం లేదు సార్, అంటూ నవ్వుతూ సర్దుకుపోయే ప్రయత్నం చేశారు. ఏం నవ్వుతున్నావ్? తమాషాగా ఉందా? అంటూ మరింత గా మిశ్రా రెచ్చిపోయారు. ఆగకుండా ఐదారు నిమిషాల పాటు అందరూ వినేలా నోటికి పని చెప్పారు. అంతటితో శాంతించకుండా పక్కనే ఉన్న కృష్ణా జిల్లా ఎస్పి విద్యాసాగర్ నాయుడిని తన దగ్గరికి వచ్చాక సిదా ఖడో (సరిగ్గా నిల్చో) అంటూ హుకుం జారీ చేశారు. సర్, నేను సరిగ్గానే ఉన్నాను అని అంటుండగా ఏమిటి నోరు లేస్తోంది తమాషాలు చేయకు అని అరిచారు. హుందాగా వ్యవహరించవలసిన సీనియర్ అధికారి ఇష్టారీతిన వ్యవహరించడంతో అక్కడున్న అధికారులు విస్తుపోయారు. ఆయన అంతటితో ఊరుకోకుండా... కలెక్టర్ కు కొరియర్ లో' లేస్ ఉన్న బూట్లు పంపినట్లు తెలిసింది. ఈ వార్త కృష్ణా జిల్లా అధికార యంత్రాంగంతో పాటు, జిల్లా పోలీస్, జిల్లా ప్రజలను కోపోద్రిక్తుల్ని చేసింది. సీఎం కార్యదర్శి అంటే స్కూల్ హెడ్మాస్టర్ అనుకుంటున్నారా? తన తోటి అధికారులు స్కూలు పిల్లలు అనుకుంటున్నారా? ఐఏఎస్ అధికారి కి డ్రెస్ కోడ్ గురించి, షూ గురించి చెప్పడం, ఐపీఎస్ అధికారికి ఎలా నిలబడాలో చెప్పడం హాస్యాస్పదంగా ఉంది అంటూ జిల్లా అధికారుల నుండి, జిల్లా ప్రజల నుండి తీవ్ర అసహనం, వ్యతిరేకత వినిపిస్తుంది.

**డి కె బాలాజీ శైలి ..** సౌమ్యుడిగా, నిరాడంబరుడిగా, కష్టపడే అధికారిగా, వివాదరహితుడిగా పేరున్న బాలాజీ, తన విలక్షణమైన పనితీరుతో రాష్ట్ర ముఖ్యమంత్రి చేత పలు సందర్భాలలో ప్రశంసలు పొందడమే కాకుండా బెస్ట్ ఎలక్టోరల్ ప్రాక్టీసెస్ అవార్డు సైతం దక్కించుకున్నారు. గత సంవత్సరం ముసోలినీలో జరిగిన కలెక్టర్ల శిక్షణలో సైతం టాపర్ గా నిలిచారు. అవార్డులతో పాటు తన పనితీరుతో ప్రజల నుండి సైతం మెప్పు పొందుతూ ముందుకు సాగుతున్నారు. అలాగే యువ ఐపీఎస్ అధికారి విద్యాసాగర్ సైతం తనదైన శైలిలో శాంతి భద్రతల పరిరక్షణలో దూకుడుగా వ్యవహరిస్తూ జిల్లా ప్రజల మన్ననలు పొందుతున్నారు. అలాంటి అధికారులను ముఖ్యమంత్రి కార్యదర్శి మిశ్రా నిష్కారణంగా అవమానించడం తగదు. జిల్లా కలెక్టర్ ను అవమానించడమంటే జిల్లా ప్రజలను అవమానించినట్లే అనే అభిప్రాయం సర్వత్రా వ్యక్తమౌతుంది. దీనిపై ముఖ్యమంత్రి తక్షణమే స్పందించి మిశ్రా పై శాఖాపరమైన చర్యలు తీసుకోవలసిన అవసరం ఉంది.

## అల్ ఇండియా ఓపెన్ కరాటే ఛాంపియన్‌నిప్‌లో పునర్వికి ప్రథమ స్థానం



**గుడివాడ,మార్చి 4 (వార్తాప్రభ) :** ఆల్ ఇండియా ఓపెన్ కరాటే ఛాంపియన్షిప్ –2026లో విద్యాలయ విద్యార్థి పునర్వి కి ప్రథమ స్థానం సాధించడం గొప్ప విషయమాని పాఠశాల డైరెక్టర్ బొప్పన విజయభాస్కర్ అన్నారు. బుధవారం రాజేంద్రనగర్‌లోని విద్యాయలలో కరాటే పోటిలలో విజేతలు నిలిచిన విద్యార్థులను అభినందిచే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విజయభాస్కర్ మాట్లాడుతూ ఇటివల మచిలీపట్నంలో జపాన్‌షాతో నిర్వహించిన కరాటే స్కూల్ నిర్వహించిన ఆలిండియా ఓపెన్ కరాటే ఛాంపియన్షిప్ 2026 కరాటే పోటీలలో 9 సంవత్సరాల బాలికల విభాగంలో తమ పాఠశాలకు చెందిన మరిపి పునర్వి ప్రథమ స్థానం, మరిపి డమరుక శ్రీసాయికి తృతీయ స్థానం సాధించనట్లు తెలిపారు. బహుమతులు సాధించిన చిన్నారులను పాఠశాల డైరెక్టర్ శాంతి, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, సిబ్బంది, పాల్గొన్నారు.

Printer Publisher and owned by V. Sree Ram Yadav. Printed at Arunodaya Notebook Mfrs Pvt Ltd #33-5-9, Papaiah Street, Seetharampuram, Vijayawada, Andhra Pradesh and Published from D.No.30-22-3/11, Beside Union Bank Of India, Kotha Vantena Road, Seetaramapuram, Vijayawada - 520004, A.P. Editor V. Sree Ram Yadav, RNI No. 12176/2004 E-mail: varthaprabhatelugudaily@gmail.com. Cell: 9347993188